JUDICIAL ENQUIRY
IN HEREAFTER LIFE
(Telugu)

# మరణానంతర న్యాయవిచారణ


అరబీ మూలం :

షేఖ్ హమూద్ బిన్ ముహమ్మద్ అల్లాహిం

తెలుగు అనువాదం :

డా॥ మౌలానా ముహమ్మద్ ఉమరి అబూఅబ్దుల్లాహ్



Published by:

THE CENTRE FOR THE KNOWLEDGE, CULTURAL & P.T. STUDIES

Post Box : 57, At & P.O. : Banjara Hills.
Hyderabad - 500 034. (A.P.) India.

# مرکز کی علمی ودینی خدمات

مذہب وملت، جماعت ومسلک کی تقیید کے بغیر درج ذیل خدمات کا انشاء اللہ عزم ہے:

1 قرآن اور حدیث پر مشتمل اسلامی کتابوں کا مختلف زبانوں میں تصنیف وترجمہ۔

2 مسائل کی تحقیق، حق کی تلاش، بحث وتفتیش۔

3 تدریس کتاب اللہ تعالی وسنت رسول اللہ صلی اللہ علیہ وسلم اور ان کے متعلقات بالخصوص علم المصطلح والاسناد

4 خالص اسلامی تعلیمات کو عام کرنا اور دینی کتابوں کی نشر واشاعت، دینی مشورے اور فتاوی اسلامیہ کی خدمات فراہم کرنا۔

5 علم مصطلح، ودراسۃ اسانید، تخریج احادیث، قواعد جرح وتعدیل میں مختصر ومطول مدتی دورے، فارغین وطلباء کو تحقیق وتالیف، ترجمہ وتفتیش کی مشق وتربیت وغیرہ خدمات سے نوازنا۔

6 مختلف موضوعات پر سمینار (ندوات، محاضرات) رفاہ عامہ، خدمات انسانیہ پر مشتمل پروگراموں کا قیام۔

7 حفظ وفہم کتاب وسنت ودیگر اسلامی علوم وثقافت پر مبنی مقابلوں کا انعقاد۔

8 ان کے علاوہ نفع بخش علمی سرگرمیوں اور سماجی خدمات میں شرکت وپیش رفت،

مرکز کے عزائم ان شاءاللہ صادقہ ہیں، اللہ رب العزت توفیق حسن سے نوازے، آمین۔

پلاٹ ۵۸، ۶۵ ’شاہ آباد روڈ‘ را’ بہ گوڈا، شمس آباد

فون 9849313744

E-mail: ibnehajar@yahoo.com

JUDICIAL ENQUIRY
IN HEREAFTER LIFE
(Telugu)

# మరణానంతర న్యాయవిచారణ

అరబీ మూలం :

**షేఖ్ హమూద్ బిన్ ముహమ్మద్ అల్లాహిం**

తెలుగు అనువాదం :

**డా॥ మౌలానా ముహమ్మద్ ఉమరి అబూఅబ్దుల్లాహ్**

*Published By:*
THE CENTRE FOR THE KNOWLEDGE, CULTURAL & P.T. STUDIES
Post Box:57, At & P.O.: Banjara Hills,
Hyderabad - 500 034 (A.P.) India

# JUDICIAL ENQUIRY IN HEREAFTER LIFE (Telugu)


Author : Shaikh Hamood bin Muhammad allahim

Translator : Dr. Moulana Mohammed Oomeri, Abu Abdullah



*All Rights Reserved with Publishers*



**2nd Edition** : **September 2013**

Copies : 2000

**Price** : **Rs.30**

Published by : **The Society For The Knowledge Cultural & Prophet Tradition Studies For IBN - E - HAJR**




## విషయసూచిక


1. ప్రతి ముస్లిం తప్పక తెలుసుకోవలసిన విషయాలు
2. ధర్మ జ్ఞానము, విద్య
3. ఆచరణ (నడవడిక)
4. ధర్మప్రచారం
5. సహనము
6. సమాధిలో ప్రశ్నించబడు విషయములు
7. మొదటి సూత్రము
8. మానవుడు తన దైవాన్ని ఎలా తెలుసుకుంటాడు?
9. ఇబాదత్ విధానాలు
10. రెండవ సూత్రము
11. మత విభాగాలు
12. మూడవ సూత్రము
13. పరలోక విచారణ ప్రదేశములో ప్రశ్నించబడే విషయాలు
14. తెలుసుకొని, విశ్వసించవలసిన విషయాలు

## తొలిపలుకులు

అల్లాహ్ పేరుతో ఆరంభిస్తు అన్ని విధాల పొగడ్తలు ఆయనకే అని తెలుపుతు, దైవప్రవక్త అయిన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులందరిపై శాంతి శుభాలు వేడుకుంటు సర్వ మానవాళికి వారి జనన మరణ సత్యాలు గుర్తు చేస్తూ మరణం తరువాత అల్లాహ్ ఆజ్ఞతో జరుగు కొన్ని సంఘటనలు తెలుపు ఈ పుస్తకాన్ని మీ కందిస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాను.

ఈ పుస్తకం జనాబ్ షేఖ్ హమూద్ అల్లాహిం గారి అరబ్బీ రచన, దీన్ని తెలుగులో అనువదించమని ఆయన నాకిచ్చారు. అల్లాహ్ అనుగ్రహముతో దానికి నేను తెలుగురూపు నిచ్చాను, తరువాత Islamic Resource Centre Founder జనాబ్ అబుల్ ఇర్ఫాన్ గారు సరిదిద్ది, మరణానంతర న్యాయవిచారణ అని నామకరణం చేయమని కోరారు, వారి అమూల్య సలహాను పాటిస్తూ పుస్తకాన్ని పదేండ్ల క్రితమే Al Batha Community & Co oparative Center Riyadh కు ప్రచురణ కొరకు సమర్పించాను. పూర్వము ఈ సంస్థ నేను అనువదించిన 1. ఇస్లాం మూలసూత్రములు 2. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) నమాజు విధానం. 3. ఇస్లాం నుంచి బహిష్కరించు విషయాలు లాంటి విశ్వాసపూరితమైన పుస్తకాలు ప్రచురించి తెలుగు ప్రజల ధార్మిక సేవకు నడుము కట్టింది.

మీ చేతులలో వున్న ఈ పుస్తకం ఈనాటి వరకు ఆ సంస్థ నుంచి వెలువడినట్టు వార్త అందలేదు. అందుకు ఈ పుస్తక ప్రయోజనాలు ప్రజలకందచేయాలనే తపనతో ఇందులో కొన్ని అవసరమైన మార్పులు, మరియు ఖురాను ఆయతులు, హదీసులు అసలు అరబ్బీ పుస్తకము నుంచి నకలుచేసి మర్కజ్ ఇబ్నె హజర్ POBOX 57 B.hills - HYD, 500 034 పతాకం కింద ప్రచురిస్తు ఖుషి చేయుచున్నాను. ఈ సేవను జయప్రదము చేయమని మన అందరి పరలోక జీవితాన్ని సరిదిద్దమని అల్లాహ్ తఆలాను కోరుతున్న మీ సేవకుడు

డా. ముహమ్మద్ ఉమరి

Road No: 14, Banjara Hills

Hyderabad 500034

Tel: 9849313744 గురువారం: 27 - 03 - 2008



అనంత కరుణామయుడు, అపార కృపాసాగరుడయిన
అల్లాహ్ పేరుతో ప్రారంభం

# మరణానంతరం జరుగు కర్మల విచారణ

# మరణానంతర సంఘటనలు, సమాధిలో మరియు పరలోక తీర్పు దినాన సంభవించు విశేషములు

### తెలుసుకోవలసిన సూత్రములు:

ప్రతి మానవుడు తన సమాధిలోను మరియు పరలోక తీర్పు దినమున మూడు విషయాలు ప్రశ్నించబడతాడు. అవి తెలుసుకొనుట ఎలా? అందుకు మార్గాలు ఈ విధంగా ఉన్నాయి:-

1. ధర్మజ్ఞానము ద్వారానే మనిషి వాస్తవికతకు సంబంధించిన నిజమైన గమ్యము చేరుకోగలడు. అల్లాహుతాలా తన ప్రవక్తల ద్వారా ఇలా తెలియ జేసినాడు:

فَاعْلَمْ اَنَّهُ لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَاسْتَغْفِرْ لِذَنْۢبِكَ [1]

"అల్లాహ్ తప్ప మరెవడూ ఆరాధనకు అర్హుడు కాడని తెలుసు కొనుము. పాప మన్నింపు కోసం ఆయన్నే వేడుకొనుము."

ఇది జ్ఞానము ద్వారా మాత్రమే తెలుసుకోగలము. చదువుకున్నవారే జ్ఞానులుగా మారెదరు. ఆ జ్ఞానము వలనే వారు దైవప్రవక్తలకు వారసు లవుతారు. వారసత్వమున ఎలాంటి ధనము లభ్యము కాదు. కేవలం జ్ఞానము వలనే ఆ వారసత్వాన్ని వరముగా పొందగలరు. ఈ భాగ్యము ఎవరికి లభిస్తుందో వారికి గొప్ప నిధి లభించినట్లే. జ్ఞానార్జన మార్గంలో నడిచిన వ్యక్తికి అల్లాహుతాలా స్వర్గమార్గమును సుగమం చేయును.[2]

---

1. సూరయె ముహమ్మద్, ఆయత్-19 2. సహీ ముస్లిం

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా తెలిపెను:

إِنَّمَا يَخْشَى اللَّهَ مِنْ عِبَادِهِ الْعُلَمَاءُ [3]

"అల్లాహ్ దాసులలో జ్ఞానులు మాత్రమే ఆయనకు భయపడతారు."

وَمَا يَعْقِلُهَا إِلَّا الْعَالِمُونَ [4]

"జ్ఞాన సంపన్నులే ఆ విషయములు అర్థం చేసుకుంటారు."

وَقَالُوا لَوْ كُنَّا نَسْمَعُ أَوْ نَعْقِلُ مَا كُنَّا فِي أَصْحَابِ السَّعِيرِ [5]

2. "వారు ఇలా అంటారు: అయ్యో మేము గనక (ఆనాడు) విని ఉంటే లేదా గ్రహించి ఉంటే ఈనాడు ఇలా నరకాగ్ని శిక్షకు గురయిన వారిలో చేరి ఉండేవారము కాము కదా!"

هَلْ يَسْتَوِي الَّذِينَ يَعْلَمُونَ وَالَّذِينَ لَا يَعْلَمُونَ [6]

3. "జ్ఞానం లేనివారు, జ్ఞానం ఉన్నవారితో సమానులు కాగలరా?"

మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ఉపదేశించారు:

« من يرد الله به خيرا يفقهه في الدين ، وإنما العلم بالتعلم [7] »

"అల్లాహ్ ఎవరికైతే మేలు చేయదలచునో అతనికి ధర్మజ్ఞానము ప్రసాదించును. విద్యను ఆర్జించటం వలనే అది లభించును."

హజ్రత్ అబూజర్ (రజి) గారు తన మెడ చూపుతూ ఈ విధముగా బోధించిరి: « لو وضعتم الصمصامة [8] على هذه وأشار إلى قفاه ثم

3. సూరయె ఫాతిర్, ఆయత్-28 4. అన్ కబూత్, ఆయత్-43
5. అల్‌ముల్క్, ఆయత్-10 6. జుమర్, ఆయత్-9
7. సహీ బుఖారి 8. ఖడ్గము



ظننت أني أنفذ كلمة سمعتها من النبي ﷺ قبل أن تجهزوا علي لأنفذتها »

"నా మెడ మీద ఖడ్గం ఉంచి శిరస్సు ఖండించుటకు ఎవరైనా సిద్ధంగా ఉన్నప్పటికీ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ద్వారా వినిన ప్రవచనాన్ని అమలు పరచమనిన దాన్ని నేను వెంటనే పాటించెదను."

హజ్రత్ అబ్దుల్లా ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్‌హు) గారు ఈ విధంగా ఉపదేశించిరి:

« كونوا ربانيين حلماء فقهاء » [9]

"మీరు దైవాన్ని ప్రేమించేవారుగా, గుణవంతులుగా మరియు విజ్ఞులుగా మారండి."

ఆరాధ్యుడు, సృష్టికర్త, పోషకుడు అయిన అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను, ఆయన ప్రసాదించిన ధర్మాన్ని గురించి తెలుసు కొనుటకు మార్గము విద్యాజ్ఞానములే కదా! అలాంటి విద్యా జ్ఞానములు నేర్చుకొనుట కూడా దైవారాధనగానే పరిగణించబడును.

1. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)గారు ధర్మ విద్య ఘనతను ఈ విధంగా తెలియజేశారు:

(అ) హజ్రత్ అబూ దర్దా (రజియల్లాహు అన్‌హు)గారు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచనాన్ని ఇలా తెలిపిరి:

من سلك طريقا يلتمس به علما سهل الله له به طريقا إلى الجنة ،
وإن الملائكة لتضع أجنحتها رضا لطالب العلم ، وإن طالب العلم
يستغفر له من في السماء والأرض حتى الحيتان في الماء ،
وإن فضل العالم على العابد كفضل القمر على سائر النجوم [10]

9. బుఖారి షరీఫ్, కితాబుల్ ఇల్మ్

"ధర్మ విద్యను వెతుక్కుంటూ వెళ్ళిన వ్యక్తికి అల్లాహ్ స్వర్గమార్గం సుగమం చేయును. ఆ విద్యార్థి కొరకు (అతని దారిలో) దైవదూతలు తమ రెక్కలను నేలమీద పరచి ఉంచును. అతని పాప మన్నింపు కొరకు భూమ్యాకాశములలో గల ప్రతిజీవి, నీటిలో గల చేపలు కూడా దేవుడ్ని వేడుకొనును. చంద్రుడికి నక్షత్రాల మీద ఎలా ఘనత కలదో అలా దైవజ్ఞానికి (సామాన్య) ఆరాధకుని మీద ఘనత కలదు."

(ఇ) హ్రజత్ అబూహురైరా (రజియల్లాహు అన్హు)గారు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)గారి ద్వారా వినిన ఒక హదీసు ఇలా ఉన్నది:

"ధర్మజ్ఞానాన్ని వెతుక్కుంటూ వెళ్ళిన అదృష్టవంతునికి అల్లాహ్ స్వర్గమార్గము సుగమం చేయును."[11]

(ఉ) హ్రజత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు)గారు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సలం)గారి దారా వినిన మరొక హదీసు ఇలా ఉన్నది:

الدنيا ملعونة، ملعون ما فيها إلا

[12] ذكر الله تعالى وما والاه وعالماً ومتعلماً

"దైవస్మరణ, దానికి సంబంధించిన విషయం, పండితుడు, విద్యార్థి తప్ప ఇహలోకం, అందులో గల ప్రతి వస్తువూ శాపగ్రస్తమైనవే."

**2. ఆచరణ:-** ధర్మవిద్య ముఖ్యమైనదని, దాన్ని నేర్చుకొనుట మరీ ముఖ్యమని తెలుసుకున్న తరువాత, ఆ తెలుసుకున్న విషయములను ఆచరించుట అతి ముఖ్యమని తెలుసుకోవలెను. ఏ జ్ఞానాన్ని ఆచరించుట జరగదో అది అపాయకరమనే విషయము, మరియు చిక్కు సమస్యగా మారును. ఈ విషయమయి అల్లాహ్ ఈ విధంగా తెలిపినాడు:-

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لِمَ تَقُولُونَ مَا لَا تَفْعَلُونَ
كَبُرَ مَقْتًا عِندَ اللَّهِ أَن تَقُولُوا مَا لَا تَفْعَلُونَ

"విశ్వాసులారా! మీరు ఆచరించని విషయాలను గురించి ఎందుకు మాట్లాడుతారు? అలాంటి విషయాలను గురించి మాట్లాడుట, అల్లాహ్‌కు ఆగ్రహాన్ని తెప్పించును."[13]

---

*10. సునన్‌దారిమి (1/83), అబూదావూద్ (3/317 హ 3641), తిర్మిజి (4/153 హ 2822), ఇమాం అహ్మద్, నసాయి తదితరులు ఈ హదీసును నమోదించారు.* *11.సుననె దారిమి*



నేర్చుకున్న విద్యను అమలు పరచుట ముఖ్యమని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు కూడా తెలిపిరి. అలాంటి కొన్ని ప్రవచనములు ఇక్కడ వ్రాయడమైనది-

(అ) హ్రజత్ అబూహురైరా (రజియల్లాహు అన్హు)గారు మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)గారు చేయు దుఆ (వేడుకోలు) గురించి ఇలా తెలిపిరి:

« اللهم إني أعوذ بك من علم لا يَنْفَع

ومن دعاء لا يُسْمَع، ومن قلب لا يَخْشَع، ومن نفس لا تَشْبَع [14]

"ఓ అల్లాహ్! ప్రయోజనము కాని విద్య బారినుండి నేను నీ శరణు కోరుతున్నాను. (అలాగే) స్వీకారానికి నోచుకోని వేడుకోలు (దుఆ)కు, నీ భయంలేని హృదయానికి, సంతృప్తి చెందని మనస్సుకు నన్ను దూరముగా ఉంచుము."

(ఇ) హ్రజత్ అబూహురైరా(రజియల్లాహు అన్హు) గారి ప్రకారము దైవపవక (సలలాహు అలెహి వ సలం)గారు ఇలా దుఆ చేసేవారు:

اللهم انفعني بما علمتني وعلمني ما

[15] يَنفعني وزدني علماً

"ఓ అల్లాహ్! నీవల్ల నాకు లభించిన విద్య ప్రయోజనకరమైనదిగా చేయుము. నాకు ప్రయోజనం చేకూర్చే విద్యనే ప్రసాదించుము. నా విద్యను వృద్ధి చేయుము."

(ఉ) హ్రజత్ అబూహురైరా (రజియల్లాహు అన్హు)గారి ప్రకారము దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఈ విధంగా తెలిపినారు:

[16] إن مثل علم لا ينفع كمثل كنز لا ينفق في سبيل الله

"ఉపయోగపడని విద్య దైవమార్గములో ఖర్చుపెట్టని ధనము లాంటిది."

---

*12. సుననె ఇబ్నెమాజా తబరాని మొజం అవ్‌సత్*

*13. సూరయె సఫ్ - ఆయత్ 3*

సుఫ్యాన్ ఇబ్నె ఉయైనాగారు ఈ విధంగా తెలిపిరి: "తాను ఆర్జించిన జ్ఞానము ద్వారా ప్రయోజనము పొందనివాడు ప్రజలందరిలోకెల్లా పెద్ద అజ్ఞాని. తాను తెలుసుకున్న విషయాల ప్రకారం నడుచుకున్నవాడు గొప్ప జ్ఞాన సంపన్నుడు. అలాగే అందరికన్నా మిక్కిలి దైవభక్తి గలవాడు అందరిలోకల్లా గొప్పవాడు."

**3. దఅవత్ (ధర్మప్రచారం):-** ధర్మప్రచారము ఆచరణతో ముడిపడి ఉన్నది. ప్రజలను దైవమార్గము వైపునకు ఆహ్వానించవలెను. అన్ని రకాల విద్యా జ్ఞానాలను ఇతరులకు నేర్పవలెను. ప్రజలకు మతాచారాలను తెలుపవలెను. మత ప్రచారము చేయుట ప్రతి ముస్లిం బాధ్యత. (పరలోకములో) ఇందుకు గొప్ప ప్రతిఫలము కలదు. అల్లాహు తఆలా దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా ఆదేశించెను:

يَا أَيُّهَا الرَّسُولُ بَلِّغْ مَا أُنزِلَ إِلَيْكَ
مِن رَّبِّكَ ۖ وَإِن لَّمْ تَفْعَلْ فَمَا بَلَّغْتَ رِسَالَتَهُ [17]

"ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరపు నుండి నీపై అవతరించిన దానిని ప్రజలకు అందజేయుము. అలా చేయకపోతే, ఆయన ప్రవక్తగా నీవు నీ బాధ్యతను నెరవేర్చనివాడవు అవుతావు."

وَمَنْ أَحْسَنُ قَوْلًا مِّمَّن دَعَا إِلَى اللَّهِ
وَعَمِلَ صَالِحًا وَقَالَ إِنَّنِي مِنَ الْمُسْلِمِينَ ﴿٣٣﴾ [18]

"అల్లాహ్ మార్గము వైపునకు పిలిచి, మంచి పనులు చేసి నేను ముస్లిం అని ప్రకటించే వ్యక్తి మాటకంటే మంచి మాట మరెవరిది కాగలదు?"

**4. సహనము:-** ఓ సోదరా! ధర్మవిద్య నేర్చుకోవడము, దాని ప్రకారము మన నీతి నడవడికలను సంస్కరించుకోవడము, అల్లాహ్ మార్గం వైపునకు ఇతరులను ఆహ్వానించడము, వీటన్నిటికి ఓర్పు చాలా అవసరము. సహనం వహించే వారికి పరలోకములో మంచి ప్రతి ఫలము కలదు. దైవమార్గములో

14. ఇబ్నెమాజా 1/92 హ 250   15. ఇబ్నెమాజా 1/92 హ 250

16. ముస్నదె అహ్మద్ 2/499



ఎదురయ్యే కష్టాలను సహించవలెను. సహనము విడనాడకూడదు. ఉదాహరణకు ఖుర్ఆన్, హదీసుల్లో కొన్ని విషయాలు చూడండి:

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اصْبِرُوا وَصَابِرُوا [19]

"విశ్వాసులారా! సహనంతో వ్యవహరించండి.(దైవ మార్గంలో) స్థిరముగా ఉండండి."

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اسْتَعِينُوا بِالصَّبْرِ وَالصَّلَاةِ ۚ إِنَّ اللَّهَ مَعَ الصَّابِرِينَ [20]

"విశ్వసించిన ఓ ప్రజలారా! (మీకు ఆపదలు వచ్చినపుడు) సహనము ద్వారా, నమాజు ద్వారా (దేవుని సహాయము) అర్థించండి. సహనము కలవారికి అల్లాహ్ తోడుగా ఉండును."

إِنَّمَا يُوَفَّى الصَّابِرُونَ أَجْرَهُم بِغَيْرِ حِسَابٍ ﴿١٠﴾ [21]

"ఓర్పు వహించే వారికి లెక్కలేనంత ప్రతిఫలము ఇవ్వబడును."

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)గారు ఈ విధంగా తెలిపినారు:

والصبر ضياء [22]

"ఓర్పు జ్యోతిగా పరిణమించును."

ఓర్పుకు సంబంధించిన విషయాలు సూరయె అస్ర్‌లో ఈ విధంగా తెలియజేయబడినవి:

وَالْعَصْرِ ﴿١﴾ إِنَّ الْإِنسَانَ لَفِي خُسْرٍ ﴿٢﴾ إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
وَتَوَاصَوْا بِالْحَقِّ وَتَوَاصَوْا بِالصَّبْرِ ﴿٣﴾ [23]

"కాలము సాక్షిగా! మానవుడు నిస్సందేహంగా నష్టపోతున్నాడు -

17. సూరయె మాయిదా, ఆయత్ - 67

18. సూరయె ఫుస్సిలత్, ఆయత్ - 33

19. సూరయే ఆలి ఇమ్రాన్, ఆయత్ - 200

20. సూరయే బఖరా, ఆయత్ - 153

21. సూరయే జుమర్, ఆయత్-10   22. సహీముస్లిం (1/203 హ223)

23. సూరయే అస్ర్

విశ్వసించి మంచి పనులు చేయువారు, పరస్పరము సత్యాన్ని గురించి, సహనము గురించి బోధించుకునేవారు తప్ప."

ఈ సూరాలోని సారాంశము ఏమిటంటే, ఈ క్రింద వ్రాయబడిన నాలుగు లక్షణాలు కలిగిన వారు తప్ప సర్వమానవాళి నష్టపోతున్నది. ఈ లక్షణాలు ఎవరిలో ఉంటాయో వారు నష్టానికి దూరముగా ఉంటారు.

1. అల్లాహుతఆలా సర్వ లోకాలకు సృష్టికర్త మరియు యజమాని అని విశ్వసించవలెను.
2. ఆరాధనకు అర్హుడు అల్లాహ్ ఒక్కడే. మరెవ్వరూ అందుకు అర్హులు కారని అంగీకరించవలెను.
3. జ్ఞానముతో కూడి ఉన్న విశ్వాసము. సరయిన మతాధారాల పునాదులపై ఆచరించిన పుణ్యకార్యాలు. ఈ ఆధారాలు (మత ప్రమాణములు) అల్లాహ్ దగ్గర నుంచి చివరి దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)గారిపై అవతరించినవని నమ్మవలెను.
4. ఇలాంటి విశ్వాసము, దానికి సంబంధించిన విషయాల వైపుకు తోటి మానవులను యుక్తితో ఆహ్వానించవలెను.

ఇలా చేస్తే సత్యాన్ని అవలంబించుట, దాని వైపునకు ఇతరులను ఆకట్టుకొనుట అగును. అందుకు కలుగు కష్టాలన్నిటిని సహనముతో ఎదుర్కోవలెను.

## సమాధిలో ప్రశ్నించబడు విషయములు

మనకు కనపడే ఘోరప్రమాదము (నష్టము) నుంచి బయటపడాలి. ఎప్పటికీ అంతము కాకుండా శాశ్వతముగా ఉండే సుఖ జీవితము అనుభవించాలంటే మరణానంతరము సమాధి జీవితములో ప్రశ్నించబడు విషయాలను తెలుసుకోక తప్పదు. అవి ఈ క్రింది విధంగా వివరించ బడుతున్నాయి:-

1. మన సృష్టికర్త, యజమాని గురించి కలుగు ఆలోచన ఏమిటంటే, ఆయనే మన నిజదేవుడు, ఆయనే మన ఆరాధ్య దైవం.



2. రెండవ ప్రశ్న మతము గురించి. ఈ ప్రపంచ జీవితంలో విశ్వసించి నడచుకునే దారి.

3. మూడవ ప్రశ్న దైవప్రవక్త గురించి కలుగును. ఆయన బోధనలను అంగీకరించావా లేదా అని సమాధి వ్యక్తి ప్రశ్నించబడును.

## మరణ సందర్భము (సక్రాత్)లో మరియు సమాధిలో విశ్వాసులకు, అవిశ్వాసులకు ఎదురయ్యే సంఘటనలు

హదీసుల ఆధారంగా దైవప్రవక్త (సల్లం) గారి ద్వారా తెలిసిన విషయమేమిటంటే ప్రతి మానవుడు తన సమాధి ముందు ఇలా ప్రశ్నించబడును:

1. నీ దేవుడు ఎవరు? నిన్ను సృష్టించినవాడు, నీ ప్రభువు, నీ యజమాని ఎవరు?

2. నీ ధర్మం ఏమిటి? (అంటే నీవు ఏ ధర్మాన్ని విశ్వసించావు?)

3. నీ ప్రవక్త ఎవరు? (అంటే నీవు విశ్వసించిన దైవప్రవక్త ఎవరు?)

పై విషయాలు మనకు హజ్రత్ బరాబిన్ ఆజిబ్ రజియల్లాహు అన్హు గారు వివరించిన ఈ క్రింది హదీసు ద్వారా తెలిసినవి.

"అన్సార్ ముస్లింలలో[1] ఒక వ్యక్తి మరణించగా అతని జనాజా వెంటే దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మరియు మేము ప్రవక్త అనుచరులు) సమాధి దగ్గరకు వెళ్ళాము. కాని సమాధి ఇంకనూ త్రవ్వబడలేదు. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఖిబ్లా వైపు కూర్చుండిరి. ఆయన చుట్టూ మేము మా తలలపై పక్షులు కూర్చున్నట్లు తలలాడించక నిశ్శబ్దంగా కూర్చుంటిమి. (అప్పుడు) ఆయన చేతిలో కర్ర (ముక్క) ఉండెను. దాంతో

1. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన అనుచరులతో మక్కా నుంచి హిజ్రత్ (వలస) చేసి మదీనా చేరిన తరువాత వారందరికీ ఆశ్రయం ఇచ్చి సహాయం చేసిన మదీనా ముస్లింలను అన్సార్ ముస్లింలు అంటారు.

అయన నేలను త్రవ్వుతూ ఒకసారి ఆకాశము వైపునకు, మరొకసారి భూమి వైపునకు చూడసాగిరి. అలా మూడుసార్లు పైకి, క్రిందికి చూపులు త్రిప్పి రెండు, మూడుసార్లు ఇలా చెప్పిరి- 'సమాధి యాతన నుంచి అల్లాహ్ శరణు కోరుకోండి.'

మరలా స్వయంగా ఆ మహానుభావుడే మూడుసార్లు ఇలా అనెను- 'ఓ అల్లాహ్! సమాధి యాతన నుంచి నీ శరణు కోరుచున్నాను.'

ఆ తరువాత ఆయన ఇలా బోధించిరి- ముస్లిం ఇహలోకమును వీడి, పరలోక ప్రయాణానికి సిద్ధపడేటప్పుడు అతని వద్దకు ఆకాశము నుంచి దైవదూతలు దిగివస్తారు. వారి ముఖములు సూర్య తేజమువలె ప్రకాశవంతముగా ఉండును. వారు తమ వెంట కఫను వస్త్రాలు, కర్పూరము (సుగంధములు) తీసుకొని వచ్చెదరు, ఆ తరువాత మలకుల్ మౌత్ (మరణదూత) వచ్చి వాని తలగడ వైపున కూర్చొని ఇలా చెప్పును: "పవిత్రమైన పుణ్యాత్మా! అల్లాహ్ నీ పాపములు మన్నించును. ఆయన ప్రసన్నతను పొందుదువుగాని రా" ఇలా అనగానే నీటికుండ నుంచి నీటి చుక్కరాలినట్లు అతని దేహము నుండి ప్రాణము బయటికి వెడలును. తరువాత మరణదూత ఆ ప్రాణాన్ని తన వెంట తీసుకెళ్ళును."

మరొక ఉల్లేఖనము ద్వారా ఇలా తెలుస్తున్నది:

"అతని ప్రాణము బయల్పడిన తక్షణమే ఆకాశము మరియు భూమ్యాకాశాల మధ్య ఉన్న ప్రతి దైవదూత అతని కొరకు దువా చేయును. అప్పుడు ఆకాశ ద్వారములు తెరువబడును. ప్రతి ద్వారము దగ్గర ద్వారపాలకులు సురక్షితముగా తమ వద్ద నుంచి ఆ ప్రాణము తరలిపోవలెనని అల్లాహ్‌ను ప్రార్థించెదరు."

ఆ ప్రాణాన్ని సువాసన గల కఫనులో ఉంచుకొందురు. దాని నుంచి ప్రపంచంలోకెల్లా అతి గొప్ప కస్తూరి సువాసన వెలువడును. ఈ ప్రాణము తీసే సంఘటనను అల్లాహ్ ఇలా తెలియజేసెను:

"మా దూతలు అతని ప్రాణము తీసిరి. అందులో వారు ఎలాంటి కొరత చేయలేదు."



ఆ ప్రాణాన్ని తీసుకొని ఆ దైవదూతలు పైకి పోయెదరు. అప్పుడు ఆ ఆత్మ నుంచి ప్రపంచంలోకెల్లా గొప్ప కస్తూరీ సువాసన వెదజల్లును. వారు ప్రతి ఆకాశంలోనూ ఉండు ఇతర దైవదూతల బృందాలను కలుసుకుంటారు. ఆ దూతలు 'ఏమిటి ఈ సువాసన?' అని అడిగినప్పుడు వారు 'ఇతను ఫలానా వ్యక్తి కుమారుడు ఫలానా' అని బదులు చెప్పెదరు. అప్పుడు వారు ప్రపంచంలో మృతునికి ఉన్న పేర్లన్నిటిలో ఎంతో మంచి పేరును ప్రస్తావించెదరు. ఇలా వారు మొదటి ఆకాశం చేరుకొని లోపలికి ప్రవేశించే అనుమతి కోరెదరు. ద్వార పాలకులు వారి కోసం ద్వారం తెరుస్తారు. ఇదే విధముగా ఏడు ఆకాశాలలోనూ జరుగును. తరువాత అల్లాహుతఆలా ఆ దూతలను ఇలా ఆజ్ఞాపించును: "నా ఈ దాసుని పేరు 'ఇల్లియ్యీన్'[2] లో వ్రాయండి."

وَمَآ أَدْرَىٰكَ مَا عِلِّيُّونَ ﴿١٩﴾ كِتَٰبٌ مَّرْقُومٌ ﴿٢٠﴾ [3]

"ఇల్లియ్యీన్ అంటే ఏమిటో నీకు తెలుసునా? అదొక వ్రాయబడిన గ్రంథము."

ఇల్లియ్యీన్‌లో పేరు వ్రాయబడిన తరువాత ఆ ఆత్మను తిరిగి భూలోకానికి తీసుకెళ్ళండి అని అల్లాహ్ ఆజ్ఞాపించును. "ఇలా నేను వారికి వాగ్దానము చేశాను. మొదట నేను మట్టితోనే వారిని సృష్టించితిని. ఆ మట్టిలోకే వారిని తిరిగి పంపుతున్నాను. ఆ తరువాత వారిని (ప్రళయదినాన) మట్టి నుంచే బైటికి వచ్చు ఏర్పాటు చేయుదుము."

కావున ఆ ఆత్మ భూలోకానికి (అంటే సమాధికి) తిరిగి పంపబడును. ఆ విధముగా అది తిరిగి మృతుని శరీరంలోకి పంపబడును. అప్పుడు అతని బంధుమిత్రులు గోరికట్టి ఇంటికి తిరిగి వెళ్తుంటే అతను సమాధిలో నుంచి వారి చెప్పుల శబ్దము వింటాడు.

ఆ తరువాత గంభీరముగా అరచు ఇద్దరు దైవదూతలు వాని వద్దకు వచ్చి అరచి వానిని లేపి కూర్చోబెట్టెదరు. తరువాత ఇలా ప్రశ్నించెదరు:

2. స్వర్గవాసుల పేర్లు నమోదు చేయబడు రిజిస్టర్‌ను ఇల్లియ్యీన్ అనెదరు. అలాగే నరకవాసుల పేర్లు నమోదు చేయబడు రిజిస్టర్‌ను సిజ్జీన్ అనెదరు.

3. *సూరయే ముతఫ్ఫిఫీన్, ఆయత్ : 19-22*

**మొదటి ప్రశ్న:** నీ ప్రభువు (దేవుడు) ఎవరు? అందుకు అతను 'అల్లాహ్' అని బదులు పలుకును.

**రెండవ ప్రశ్న:** నీ మతమేమిటి? దానికి అతను "నా మతము ఇస్లాం" అని సమాధానమిచ్చును.

**మూడవ ప్రశ్న:** మీ వద్దకు పంపబడిన ఈ వ్యక్తి గురించి నీ అభిప్రాయము ఏమిటి? దానికి అతను "ఆ మహానుభావుడు అల్లాహ్ ప్రవక్త" అని బదులు చెప్పును.

**నాలుగవ ప్రశ్న:** నీ నడవడిక ఏమిటి? అందుకు అతను "నేను దైవగ్రంథము (ఖుర్ఆన్ షరీఫ్) చదివాను. దాన్ని నేను విశ్వసించాను. అది ప్రకటించిన ప్రతి విషయము నిజమని నమ్మాను" అని సమాధానము ఇచ్చును.

మరలా ఆ దూతలు అతడిని కేకపెట్టి నీ ప్రభువు (దేవుడు) ఎవరు? నీ మతమేది? నీ ప్రవక్త ఎవరు? అని అడిగెదరు. విశ్వాసికి జరిగే తుది పరీక్ష ఇదే.

ఈ విషయమును అల్లాహుతాలా ఈ విధంగా తెలియజేశాడు:

يُثَبِّتُ اللَّهُ الَّذِينَ آمَنُوا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيَاةِ الدُّنْيَا وَفِي الْآخِرَةِ [4]

"ఒక స్థిరమైన వాక్కు ఆధారముగా ఇహలోకములోనూ, పరలోకములోనూ విశ్వాసులకు అల్లాహ్ నిలకడను ప్రసాదించును."

అప్పుడు విశ్వాసి నా ప్రభువు (దేవుడు) అల్లాహ్, నామతము ఇస్లాం, నా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అని బదులు చెప్పును. తరువాత ఆకాశము నుంచి ఈ విధంగా ఒక ప్రకటన వినబడును:

"నా భక్తుడు (దాసుడు) నిజము చెప్పెను. అందుకు ప్రతిఫలంగా అతని కొరకు స్వర్గము నుంచి పాన్పు తెచ్చి ఏర్పరచండి, అతనిని స్వర్గ వస్త్రములతో అలంకరించండి. స్వర్గంలోని ఒక ద్వారాన్ని శాశ్వతంగా సమాధివైపు తెరచి ఉంచండి. అతని సమాధిని కనుచూపు మేరంత విశాలంగా చేయండి."

ఆ తరువాత అతని వద్దకు మంచి దుస్తులు ధరించి సువాసనలతో

4. సూరయే ఇబ్రాహీం, ఆయత్ - 27



ఘుమఘుమలాడు ఓ సుందరాంగుడు వచ్చి ఇలా చెప్పును:

"నీకు లభించిన సిరిసంపదలతో సుఖపడుము దైవ ప్రసన్నత పట్ల, ఎన్నటికీ తరగని స్వర్గ సౌఖ్యాల పట్ల (వాగ్దానంపై) గర్వించుము. ఈ రోజు కొరకే నీవు ఎదురుచూచేవాడివి కదా?"

అప్పుడు ఆ సమాధి వ్యక్తి వచ్చిన వానికి సలాం చేసి నీవెవరు? నీ ముఖములో మేలు, మంచి తనములు తప్ప మరేది లేదు" అని అడుగుతాడు.

దానికి ఆ దైవదూత

"నేను నీ పుణ్యకార్యాలు, నీతి నడవడికల రూపాన్ని" అని చెప్పును. "దేవుని సాక్షిగా నాకు తెలిసిన ప్రకారము దైవారాధనలో ఎన్నడూ నీవు అలస్యము చేసేవాడివి కాదు. నీవు ఎల్లప్పుడు పాపానికి వెనకాడేవాడివి. అందుకు అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలము ప్రసాదించుగాక" అని అతనికి సమాధానము లభించును. తరువాత స్వర్గ నరకాల ద్వారములు సమానంగా తెరచి ఈ విధంగా చెప్పబడును:

"నీవు సన్మార్గము తప్పి ఉంటే నరకములో ప్రవేశించి ఉండేవాడివి. కాని నీవు స్వర్గవాసిగా మారావు."

స్వర్గాన్ని చూచిన వెంటనే ఆ వ్యక్తి "ఓ నా ప్రభూ! ఖియామత్ (ప్రళయం) తొందరగా వచ్చేటట్టు చేయి, నా వారిని , నా సిరిసంపదల్ని చూడాలని కోరికగా ఉంది" అని చెప్పును. అప్పుడు వానికి "ఇక నీవు చీకు చింత లేకుండా ప్రశాంతంగా ఇక్కడ ఉండవచ్చును" అని చెప్పబడును.

అటు తరువాత కాఫిరు (అవిశ్వాసి) ఇహలోకాన్ని విడిచి పరలోక యాత్రకు సిద్ధమయ్యేటప్పుడు ఆకాశం నుంచి వాని దగ్గరకు రాతి (గుండె) కలిగి, (నల్లటి) ముఖముతో నరకం నుంచి కఫను చేత పట్టుకుని కొందరు దూతలు అతని వద్దకు దిగి వచ్చి కనుచూపు మేరలో దూరాన కూర్చుందురు. తరువాత మలకుల్ మౌత్ (మృత్యుదూత) వచ్చి వాని తలగడ వైపు కూర్చుని ఇలా చెప్పును:

"ఓ పాపాత్మా! బయటికి రా అల్లాహ్ ఆగ్రహమును చవి చూద్దువుగాని"

కాని ఆ ఆత్మ (మొండి ఘటంలా) శరీరాన్ని వదులుటకు సిద్ధపడదు. అప్పుడు దాన్ని బలవంతముగా లాగితీయడం జరుగును. దాంతో అతని నరాలు, కండరాలు తెగిపోవును, భూమ్యాకాశాల మధ్యనున్న దూతలందరు వానిని శపించుదురు.

ఆకాశమందున్న దూతలు శపించి గగన ద్వారాలను వానికై మూసి వేయుదురు. ఆత్మ పయనించు ప్రతి ద్వార పాలకుడు అక్కడ నుంచి అది పైకి పోకూడదని అల్లాహ్‌ను వేడుకొనును.

మరణదూతలు వాని ప్రాణాన్ని తోడేసిన వెంటనే రెప్పపాటు సమయంలో ఆ ప్రాణాన్ని తమవద్దనున్న నరకపు కఫనులో ఉంచెదరు. ప్రపంచమలోకెల్ల ఎక్కువ దుర్వాసన పెట్టు శవములా అందులోంచి దర్వాసన వచ్చును, దాన్ని తీసుకుని వారు ఆకాశాలవైపు పోయెదరు, వానికి కలుసుకునే ప్రతిదూతల జట్టు ఈ పాపిష్టి ప్రాణము ఎవరిదని ప్రశ్నించును. "ఇది ఫలానా వ్యక్తి కుమారుడు ఫలానా వ్యక్తి ప్రాణము" అని అతిచెడ్డ పేర్లతో వానిని దూతలు వర్ణింతురు.

వారు ఆ ప్రాణము తీసుకొని మొదటి ఆకాశమునకు చేరుకుని తలుపులు తట్టెదరు. తలుపులు వారి కొరకు తీయబడవు. ఈ సందర్భంలో దైవప్రవక్త (సల్లం) గారు ఈ ఆయతు చదివిరి:

لَا تُفَتَّحُ لَهُمْ أَبْوَابُ السَّمَاءِ وَلَا يَدْخُلُونَ الْجَنَّةَ
حَتَّىٰ يَلِجَ الْجَمَلُ فِي سَمِّ الْخِيَاطِ [5]

"వారికోసం ఆకాశ ద్వారాలు తెరవబడవు, సూది రంధ్రము గుండా ఒంటె ప్రవేశించనంత వరకు వారు స్వర్గములో ప్రవేశించలేరు". (సూది రంధ్రము గుండా ఒంటె ప్రవేశించడం ఎంత అసంభవమో అలాగే అవిశ్వాసులు స్వర్గము పొందుట కూడా అంతే అసంభవం")

అప్పుడు అల్లాహ్ వారికి ఇలా ఆజ్ఞాపించును: "నరకవాసుల గ్రంథము అయిన సిజ్జీన్ అనే రిజిస్టర్‌లో వారి పేరు వ్రాయండి."

అటు తరువాత "అతన్ని భూలోక సమాధికి తిరిగి పంపండి. మట్టితో

5. సూరయే ఆరాఫ్, ఆయత్ - 40



వారిని నేను సృష్టించితిని, మరలా (సమాధి) మట్టి లోనికి వారిని పంపెదను, తిరిగి ఆ మట్టినుంచే వారిని బయటికి తీసెదను. ఇలా వారికి నేను వాగ్దానము చేసాను" అని అల్లాహ్ చెప్పను.

తరువాత దూతలు ఆ ప్రాణాన్ని ఆకాశము నుంచి విసిరివేయుదురు, అది వాని శరీరములో ప్రవేశించును.

ఈ సందర్భమున దైవప్రవక్తగారు ఈ ఆయతును చదివిరి:

وَمَن يُشْرِكْ بِاللَّهِ فَكَأَنَّمَا خَرَّ مِنَ السَّمَاءِ فَتَخْطَفُهُ الطَّيْرُ
أَوْ تَهْوِي بِهِ الرِّيحُ فِي مَكَانٍ سَحِيقٍ [6]

"ఎవడైతే అల్లాహ్‌తో ఇతరులను సమానంగా చేయునో (బహు దైవారాధకుడు) వాడు ఆకాశాన్నుంచి క్రింద పడిపోయినట్టు, వాన్ని దూరప్రదేశములో పడవేయవచ్చును."

ఆ తరువాత వాని ప్రాణము వాని మృతదేహములోకి తిరిగి పంపబడును. అప్పుడు అతను వారి బంధుమిత్రులు తిరిగి పోయేటప్పుడు వారి చెప్పుల శబ్దము వింటాడు. అప్పుడు వాని దగ్గరకు గద్దించి మాట్లాడే దూతలు ఇద్దరు వచ్చి వానిని కూర్చోబెట్టి ఇలా ప్రశ్నించెదరు:

"నీ దేవుడెవ్వడు?"

"అరెరె, నాకు తెలియదే" అని వాడు బదులు పలుకుతాడు.

"నీ మతమేమి?" అనగా

"అరెరె నాకు తెలియదే" అని అంటాడు.

"మీ వద్దకు అవతరించిన (పంపబడిన)వ్యక్తి గురించి నీ అభిప్రాయం ఏమిటి?"

ఆయన పేరు తెలుసుకోలేకపోయేసరికి అతను ముహమ్మద్ అవునా అని చెప్పగా "అరెరే నాకు తెలియదు. కాని ప్రజలు ఈ విషయమై చెప్పుకుంటూ ఉండగా వినియుంటిని" అని అంటాడు.

అప్పుడు వారు అతనికి ఈ విధంగా చెప్పెదరు:

6. సూరయే హజ్, ఆయత్ - 31

"నీకేమీ తెలియదు, తెలుసుకొనుటకు ప్రయత్నము చేయలేదు." అప్పుడు ఆకాశము నుంచి "వాడు తప్పుడు వ్యక్తి. వానికి నరకపు పడకను ఏర్పరచండి, నరకపు ద్వారము వాడి సమాధి వైపు తెరచి ఉంచండి" అని శబ్దము వినబడుతుంది.

నరకపు భగభగ మండే మంట సెగలు, విషపూరితమైన మంటయాతన వాడికి తగులుతుంటుంది. వాడి ప్రక్కటెముకలు విరిగేటట్టు వాడిని సమాధి గట్టిగా అదిమివేస్తుంది.[7]

తరువాత భయంకర ఆకారము, మురికి బట్టలు,కుళ్ళువాసన గల ఒక వ్యక్తి అతని ముందు నిలిచి ఇలా చెప్పును:

"అనుభవించు, నీకిష్టమైన నీవువిరక్తి చెందే పరిస్థితి ఏర్పడింది. ఈ రోజు కొరకే నీవు ఎదురు చూసేవాడవు."

అప్పుడు వాడు "నీవెవరివి? అల్లాహ్ తరపున నీకు దుర్వార్త అందుగాక, నీ ముఖాన చెడు కీడు తెచ్చే లక్షణాలే ఉన్నాయి" అని అడుగును.

దానికి దూత "నేను నీ ఖర్మనురా"

"అల్లాహ్ సాక్షి! దైవ విధేయతకు నీవు ఎల్లప్పుడు వెనుకాడే వాడివి, అల్లాహ్‌ను ధిక్కరించు కార్యములలో పరుగుతీసేవాడివి, అందుకు (నీకు ఈ గతి పట్టింది) నీకు ఇలాంటి ప్రతిఫలాన్ని దేవుడు ప్రసాదించాడు" అని చెప్పును.

(ఇంతేకాదు) ఒక గుడ్డి, చెవిటి, మూగ అయిన దూత వానిపై నియమింపబడును. అతని చేతిలో ఒక బలమైన సమ్మెట ఉండును, దాంతో కొండను కొట్టినా పిండిగా మారును. దాంతో అతను (సమాధిలో ఉన్న పాపాత్ముడ్ని) గట్టిగా కొట్టును, వాడు పిండిగా మారును, మరలా అల్లాహ్ వాన్ని ముందులాగా యధాతథంగా మార్చును. ఆ తరువాత రెండవసారి బలంగా (సమ్మెటతో) కొట్టగా వాడు ఒక్కసారిగా గావు కేక పెట్టును. అది మానవులు, జిన్నాతులకు తప్ప అందరికీ వినిపించును, తరువాత వాని సమాధివైపు నరక ద్వారాన్ని తెరచి, అగ్ని పరుపు పరచబడును. దాంతో వాడు

---

7 అంటే సమాధి చాలా ఇరుకుగా మారిపోతుంది.



"ఓ దేవా! (నా ప్రభువా) ఖియామతు (ప్రళయం)ను రానియ్యకు" అని మొరపెట్టుకొంటాడు.[8]

మానవుడు తౌహీద్ (ఏకదైవారాధన) మౌలిక అంశాలు అడగబడతాడనే దానికి ఇది మరియు ఇలాంటి ఇతర హదీసులు మూలాధారములు. "నీ ప్రభువు (దేవుడు) ఎవరు? నీ మతమేది? మీ ప్రవక్త ఎవరు?" దానికి ముస్లిము "నా ప్రభువు అల్లాహ్, నా మతము ఇస్లాం, నా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)" అని సమాధానం ఇచ్చును అని ఈ హదీసు తెలియ చేయుచున్నది.

ఈ విషయమే అల్లాహ్ ఈ క్రింది ఆయతు ద్వారా తెలిపినాడు:

يُثَبِّتُ اللَّهُ الَّذِينَ آمَنُوا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيَاةِ الدُّنْيَا وَفِي الْآخِرَةِ [9]

"విశ్వాసులను అల్లాహ్ దృఢమైన మాటపై ఇహలోకములోనూ, పరలోకములోనూ నిలకడను ప్రసాదిస్తాడు."

కావున ప్రతి స్త్రీ పురుషుడు ఈ క్రింద వ్రాయబడిన కొన్ని సూత్రములు తెలుసుకొనుట చాటా అవసరము.

**మొదటి సూత్రము:**

1. అల్లాహ్ (తఆలా) అందరికి ప్రభువు, దేవుడు, సృష్టికర్త పోషకుడు, అనేక సౌభాగ్యాలు ప్రసాదించువాడని విశ్వసించాలి. ఆయన మానవుల్ని వృధాగా పుట్టించలేదు. పుట్టించి పూరికే వదలలేదు. వారి వద్దకు దైవప్రవక్తలను పంపుతాడు.వారు అల్లాహ్ సూక్తులను వినిపించుతారు. వారికి సన్మార్గము చూపుతారు, అల్లాహ్ మానవుల్ని పుట్టించింది ఆయన్ని ఆరాధించడానికేనని ప్రవక్తలు వారికి తెలుపుతారు. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా తెలిపినాడు: [10]

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝

"నేను జిన్నాతులను, మానవులను కేవలం నా ఆరాధనకై సృష్టించాను."

---

8. ఈ హదీసు ముస్నద్ అహ్మద్, మరియు ముస్నద్ తయాలిసి, సునన్ అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా, ముస్తద్రక్, హాకింలో గలదు.

9. సూరయే ఇబ్రాహీం, ఆయత్ - 27   10. సూరయే జారియాత్, ఆయత్ - 56

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ [11]

" అల్లాహ్‌నే ఆరాధించవలెను, మిథ్యా దైవాల ఆరాధనకు దూరముగా ఉండవలెను అని ప్రజలను హెచ్చరించుటకు మేము ప్రతి జాతిలోను ఒక ప్రవక్తను పంపాము."

(సహోదరా) అల్లాహ్ నిన్ను సృష్టించింది కేవలం అతన్ని ఆరాధించుటకేనని తెలుసుకున్నావు కదా, ఇక ఆపై తెలుసు కోవలసిందేమిటంటే, ఆయన్ని తప్ప మరొకన్ని ఆరాధించడము, ఆయనతో పాటు మరొకరిని పూజించటం (షిర్క్ చేయడం) ఆయనకు నచ్చదు, అందుకు ఆయన ఒప్పుకోడు. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహుతాలా ఇలా హెచ్చరిస్తున్నాడు:

إِنَّ اللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَاءُ [12]

"అల్లాహ్‌కు ఇతరుల్ని సాటి కల్పించే పాపాన్ని ఆయన మన్నించడు. ఇంకే తప్పైనా ఆయన కోరుకున్న వ్యక్తికి మన్నించుతాడు."

وَأَنَّ الْمَسَاجِدَ لِلَّهِ فَلَا تَدْعُوا مَعَ اللَّهِ أَحَدًا [13]

"ఆరాధనాలయాలు కేవలం అల్లాహ్‌కే స్వంతము, అక్కడ అల్లాహ్‌తో పాటు మరొకరిని ఆరాధించకండి."

అల్లాహుతాలా తనపై విశ్వాసము గలవారినే ప్రేమిస్తాడు, అవిశ్వాసులను ప్రేమించడని రుజువైంది. దీన్ని అనుసరించి, ప్రతి ముస్లిము అల్లాహ్‌కు ఇష్టమైన వాటికే కట్టుబడి ఉండాలి, అవిశ్వాసులకు దూరముగా ఉండాలి. ఎందుకంటే వారు దేవున్ని (అల్లాహ్) ఒప్పుకోరు, వారి హృదయాలలో షిర్క్ (బహుదైవారాధన) స్థిరపడి ఉన్నది. ఈ సందర్భాన ఈ మూడు విషయాలు తెలుసుకోక తప్పదు:

అల్లాహుతాలా ప్రపంచాన్ని సృష్టించింది తనను ఆరాధించుటకు

*11. సూరయే నహల్, ఆయత్ - 36*

*12. సూరయే నిసా, ఆయత్ - 48*

*13. సూరయే జిన్, ఆయత్ - 18*



మాత్రమే, సృష్టిని వృధాగా వదలిపెట్టలేదు. వారి వద్దకు ప్రవక్తలను పంపాడు. వారిని అనుసరించి నడుచుకునే వారు స్వర్గానికి పోయెదరు. ధిక్కరించువారు నరకవాసులవుతారు.

ఏకైక దేవుడైన అల్లాహ్ ఆరాధన కొరకై ప్రజలను ఆహ్వానించమని మనకు అల్లాహ్ ఆజ్ఞాపించాడు. మితిమీరిన వారికి దూరము కావలెనని ఆదేశించాడు. మితిమీరిన వారి నాయకులు ఐదుగురు.

(అ) ఇబ్లీస్ (షైతాను) అల్లాహ్ కరుణకు దూరమయి ఆయన ఆగ్రహానికి గురైనవాడు.

(ఆ) పూజలు చేయించుకొనువాడు, వాటిపట్ల మిడిసిపడేవాడు.

(ఇ) అల్లాహ్ (ఉత్తరవులు) విడిచి వేరే ఆచారాల ప్రకారం తీర్పు చెప్పేవాడు.

(ఈ) తననే ఆరాధించమని ప్రజలను ఆహ్వానించువాడు.

(ఉ) అగోచరాలు (కానరానివి) తనకూ తెలుసునని చెప్పుకునేవాడు.

2. నమాజు, ఉపవాసము, దానధర్మము, రుకూ, సజ్దా, భయం, ఆశ, సహాయం అర్థించుట, కష్టాలు, తొలగించుట వంటి విషయాలు అల్లాహ్ తప్ప ఇతరులకు వీలు కాదు. మరియు ఆరాధనకు సంబంధించిన అన్ని విషయాలలో అల్లాహ్‌కు ఇతరులను సాటి కల్పించుట అల్లాహ్ ఇష్టపడే పనులు కావు.

3. అల్లాహ్‌కు నచ్చేవారు విశ్వాసులు. మనము వారిని తప్పనిసరిగా ప్రేమించవలెను. వారికి సహాయము చేయవలెను, వారిపై కరుణ చూపవలెను, వారి కొరకు దువా అడగటము (మంచి కోరడము) వారి పాప మన్నింపు కొరకు దేవున్ని ప్రార్థించడము చేయవలెను.

దైవప్రవక్త గారి కుటుంబ సభ్యులను ప్రేమించవలెను, వారు బనూ హాషిం వంశములోని ఆ మహానుభావునికి దగ్గర బంధువులు. వారందరిలో గొప్ప వ్యక్తి అలీ బిన్ అబితాలిబ్ (రజియల్లాహు అన్‌హు).

తరువాత ఆయన కుమారులు హసన్,హుసైన్, అటు తరువాత ఆ

మహానుభావుని పినతండ్రి అబ్బాస్ (రజియల్లాహు అన్హు). అలాగే ఉమ్మహాతుల్ మోమినీన్ (ముస్లిముల తల్లులు). ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి అర్థాంగులు. వీరిపై మన ప్రేమ,గౌరవాలు వ్యక్తం చేయాలి. అలాగే ప్రేమించవలసిన వారిలో ఆయన అనుచరులు (సహాబా రజియల్లాహు అన్హుమ్) మొట్ట మొదటి ఖులఫాయె రాషిదీన్[14] అబూబకర్, ఉమర్, ఉస్మాన్, అలీ, ఆ తరువాత "అషరయె ముబష్షర (సజీవులుగా వున్నపుడే వారు స్వర్గీయులని సువార్త అందుకున్న భాగ్యవంతులు). అలాగే మిగిలిన ప్రవక్త అనుచరులు, మిగిలిన ముస్లిములందరూ మన ప్రేమకు అర్హులు.

అల్లాహ్ శత్రువులైన అవిశ్వాసులను శత్రువులుగా భావించవలెను. అలాగే ఇస్లాం పేరుతో వారికి లోబడిన వారికి దూరముగా ఉండవలెను. వీరు ఇస్లాం ఆచారాలను పాటించరు, ముస్లిములను గౌరవించరు.

కాని వారితో శత్రుత్వము వహించడము, వారి డబ్బు కాజేయడము, వారిని అగౌరవపరచడము వంటి దౌర్జన్యాలను ఇస్లాం అనుమతించదు, వారిని ఇస్లాం వైపునకు ఆహ్వానించవలెను. వారికి మంచి దారి చూపవలెను, వారి హక్కుల (సొత్తుల)ను కాపాడవలెను, వారికి నీతి మాటలు చెప్పవలెను. ఇందుకు ఆధారములు ఈ దైవ సూక్తులు చూడండి:

لَا يَنْهٰكُمُ اللّٰهُ عَنِ الَّذِيْنَ لَمْ يُقَاتِلُوْكُمْ فِى الدِّيْنِ وَلَمْ يُخْرِجُوْكُمْ
مِّنْ دِيَارِكُمْ اَنْ تَبَرُّوْهُمْ وَتُقْسِطُوْٓا اِلَيْهِمْ ۭ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ ۝
اِنَّمَا يَنْهٰكُمُ اللّٰهُ عَنِ الَّذِيْنَ قٰتَلُوْكُمْ فِى الدِّيْنِ وَاَخْرَجُوْكُمْ مِّنْ دِيَارِكُمْ
وَظٰهَرُوْا عَلٰٓي اِخْرَاجِكُمْ اَنْ تَوَلَّوْهُمْ ۚ وَمَنْ يَّتَوَلَّهُمْ فَاُولٰۗىِٕكَ هُمُ الظّٰلِمُوْنَ [15]

"ఎవరైతే ధర్మం విషయంలో మీతో యుద్ధము చేయలేదో, మిమ్మల్ని మీ ఇండ్ల నుంచి వెళ్ళగొట్టలేదో వారి పట్ల మీరు మంచితనముతో,

14. అనగా దైవప్రవక్తగారు మరణించిన తరువాత ఇస్లాం చట్ట ప్రకారం పాలించిన తొలి నలుగురు ఖలీఫాలు (చక్రవర్తులు) ఖులఫాయె రాషిదీన్ అనబడుదురు. వారి పరిపాలనను ఖిలాఫతె రాషిదా అని అంటారు.

15. అల్ ముంతహినా, ఆయాత్ - 8,9



న్యాయముతో వ్యవహరించటాన్ని అల్లాహ్ నిరోధించడు. అల్లాహ్ న్యాయము చేసే వారిని ప్రేమించును. ఎవరు మీతో ధర్మం విషయంలో యుద్ధం చేశారో, మిమ్మల్ని మీ ఇండ్ల నుండి బహిష్కరించారో, మిమ్మల్ని బహిష్కరించటంలో పరస్పరం సహకరించుకున్నారో వారితో మీరు స్నేహము చేయటాన్ని మాత్రము అల్లాహ్ ఖండిస్తున్నాడు. అటువంటి వారితో స్నేహము చేసేవారే దుర్మార్గులు."

لَا تَجِدُ قَوْمًا يُّؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ يُوَاۗدُّوْنَ مَنْ حَاۗدَّ اللّٰهَ وَرَسُوْلَهٗ
وَلَوْ كَانُوْٓا اٰبَاۗءَهُمْ اَوْ اَبْنَاۗءَهُمْ اَوْ اِخْوَانَهُمْ اَوْ عَشِيْرَتَهُمْ [16]

"అల్లాహ్‌ను, పరలోకాన్ని, విశ్వసించువారు, అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను వ్యతిరేకించువారిని ప్రేమించటాన్ని నీవు ఎన్నడూ చూడలేవు. ఆ వ్యతిరేకించేవారు వారి తల్లిదండ్రులైనా , వారి కుమారులైనా, వారి సోదరులైనా లేదా వారి కుటుంబీకులైనా సరే.

وَاِنْ اَحَدٌ مِّنَ الْمُشْرِكِيْنَ اسْتَجَارَكَ فَاَجِرْهُ
حَتّٰي يَسْمَعَ كَلٰمَ اللّٰهِ ثُمَّ اَبْلِغْهُ مَاْمَنَهٗ [17]

" ఒకవేళ ముష్రిక్కులలో ఏ వ్యక్తి అయినను శరణుగోరి (అల్లాహ్ గ్రంధాన్ని వినటానికి) మీ వద్దకు రాదలిస్తే, అతనికి శరణు ఇవ్వండి, అతను అల్లాహ్ గ్రంథాన్ని వినే అంత వరకు. తరువాత అతనిని అతని భద్రతా స్థలం వరకు చేర్చండి."

## మానవుడు తన దైవాన్ని ఎలా తెలుసుకుంటాడు?

ప్రకృతి సౌందర్యాలను, స్వయంగా తన శరీరములో గల ఎన్నో లక్షణాలను, చూచి మానవుడు తన ప్రభువును, దైవాన్ని తెలుసుకోగలడు. కావున అల్లాహ్ దివ్యఖుర్‌ఆన్‌లో ఇలా అన్నాడు:

سَنُرِيْهِمْ اٰيٰتِنَا فِي الْاٰفَاقِ وَفِيْٓ اَنْفُسِهِمْ حَتّٰى يَتَبَيَّنَ لَهُمْ اَنَّهُ الْحَقُّ [18]

"మేము ప్రకృతిలోను, వారి శరీరములోను మా మహిమలను వారికి సత్యము బాగా తెలిసే అంత వరకు చూపుతాము."

16. అల్ ముజాదలహ్, ఆయత్ - 22

17. అత్ తౌబా, ఆయత్ - 6

18. ఫుస్సిలత్, ఆయత్ 54

రాత్రి పగలు, సూర్యచంద్రులు, నక్షత్రాలు వాటి పనితీరు - ఇవన్నీ అల్లాహ్ ఉనికిని, ఆయన శక్తిని చాటి చెప్పే ప్రకృతి సౌందర్యాలే సుమా. ఈ విషయము అల్లాహ్ ఇలా తెలిపినాడు:

إِنَّ رَبَّكُمُ اللَّهُ الَّذِي خَلَقَ السَّمٰوٰتِ وَالْأَرْضَ
فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ [19]

"నిజంగా మీకు దేవుడు అల్లాహ్ మాత్రమే, ఆయనే భూమ్యాకాశాలను ఆరు రోజులలో సృష్టించాడు. ఆ తరువాత అర్ష్ (సింహాసనం)పై స్థిరపడ్డాడు."

يُغْشِي الَّيْلَ النَّهَارَ يَطْلُبُهُ حَثِيثًا ۙ وَّالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُومَ
مُسَخَّرٰتٍ بِأَمْرِهِ ۗ أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ ۗ
تَبٰرَكَ اللَّهُ رَبُّ الْعٰلَمِينَ [20]

"రాత్రిని, పగటిపై కప్పి వేస్తాడు, అప్పుడు, పగలు రాత్రి వెంట పరుగుతీయును. ఇంకా ఆయన, సూర్యుడ్ని, చంద్రుడ్ని, నక్షత్రములను పుట్టించాడు. అన్నీ ఆయన ఆజ్ఞ ప్రకారము పని చేయుచున్నవి. తెలుసుకోండి, సృష్టి ఆయనదే దానిపై ఆధిపత్యమూ ఆయనదే. అల్లాహ్ అనంతమైన శుభాలు కలవాడు."

ఇందుకు నీ దేవుడెవడంటే, నా దేవుడు అల్లాహ్ అని దాసుడు బదులు చెప్పును, ఆయన మనలందరినీ పుట్టించినవాడు. మనల్ని మరియు సర్వలోకాలను పోషించువాడు, అందరికి తన భాగ్యాలన్ని ప్రసాదించినాడు. అల్లాహ్ మాత్రమే దైవము. ఇకపోతే సర్వలోకాల సృష్టికర్త, వారిని కనిపెట్టువాడు, తన ఆరాధన కోసమే అందరిని పుట్టించాడు. అందుకే ఆయన ప్రతి మాట అంగీకరించవలెను. ప్రతి ఆజ్ఞ శిరసావహించవలెను. ఆ ఆజ్ఞ దివ్యఖుర్ఆన్ ద్వారా తెలిసినదైనా కావచ్చు, లేక రసూలుల్లాహ్ (ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ద్వారా తెలిసిన సహీహ్ హదీసులు లేక మత విద్వాంసులు పరిశీలించి వహీ అని ఒప్పుకున్నా హదీసులైనా కావచ్చును. వాటిననుసరించి నడుచుకోవలెను. వాటిలోని విషయం మనకు తెలిసినా, తెలియకపోయినా అల్లాహ్ ఆజ్ఞాపించిన ప్రతి ఆజ్ఞను అంగీకరించడము, వదలమన్న ప్రతి విషయాన్ని వదులుకోవలెను.

---

19, 20. అల్ ఆరాఫ్, ఆయత్ - 54



ఇబాదత్ (ఆరాధన) కేవలం అల్లాహుతాలాకే అర్పించవలెను, ఇందులోని ఏ భాగము ఇతరులకు అర్పించకూడదు అని తెలుసుకున్న తరువాత ఇబాదత్ అంటే ఏమిటో తెలుసుకోవాలి.

పాఠకులారా! ఇబాదత్ అనగా అల్లాహుతఆలా మెచ్చి, మరియు ఒప్పుకునే ప్రతిది కనబడే కనబడని ప్రతిమాట, ప్రతిపని ఇబాదత్ (ఆరాధన) అని అంటారు. అల్లాహ్ జారీ చేసిన ప్రతి ఉత్తరువు (అజ్ఞ)ను వీలైనంత వరకు - పాటించవలెను. వద్దన్నది విడిచి ఇక చేయమన్నది చేయుట దాసుని ధర్మము.

అల్లాహుతఆలా ఈ విధంగా తెపిపినాడు:

فَاتَّقُوا اللَّهَ مَا اسْتَطَعْتُمْ [21]

"వీలైనంత వరకు అల్లాహ్‌కు భయపడండి."

لَا يُكَلِّفُ اللَّهُ نَفْسًا إِلَّا وُسْعَهَا [22]

"ఏ ప్రాణికి తన శక్తికిమించిన బాధ్యతలు అల్లాహ్ మోపడు."

అల్లాహుతాలా వద్దన్న ప్రతి దాన్ని వదిలివేయవలెను. వద్దన్న వాటికి దూరము కావటంలో ఎలాంటి అభ్యంతరము ఉండకూడదు. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా బోధించారు:

ما أمرتكم به فأتوا منه ما استطعتم
وما نهيتكم عنه فاجتنبوه [23]

"నేను చేయమన్నది మీ శాయశక్తులా నెరవేర్చండి. నేను వద్దన్న ప్రతి పని చేయకండి."

---

21. తఘాబున్, ఆయత్ - 16

22. బఖరా, ఆయత్ - 286

23. సహీహ్ బుఖారి (8/143) ఆరాధన

## ఇబాదత్ విధానాలు

### 1. దువా (వేడుకోలు)

అల్లాహుతఆలా ఇలా తెలిపాడు :

[1] ادْعُوا رَبَّكُمْ تَضَرُّعًا وَّخُفْيَةً

"మీ ప్రభువును భయముతోనూ, ఆశతోనూ వేడుకోండి."

[2] وَّادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ

"మీ ధర్మాన్ని ఆయన కొరకు ప్రత్యేకించుకొని ఆయన్నే వేడుకోండి."

### 2. భయము, భీతి, ఆశ

అల్లాహుతఆలా ఇలా ఆదేశించాడు :

[3] فَلَا تَخَافُوْهُمْ وَخَافُوْنِ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ

"వారికి మీరు భయపడకండి, మీరు విశ్వాసం (ఈమాన్) గలవారైతే నాకే భయపడండి."

మరొకచోట అల్లాహ్ తెలిపినది :

فَمَنْ كَانَ يَرْجُوْا لِقَآءَ رَبِّهٖ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا

وَّلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهٖٓ اَحَدًا [4]

"తన దేవుణ్ణి కలుసుకుంటాననే నమ్మకమెవరికుందో వారు పుణ్య కార్యములు చేయవలెను. తన దైవారాధనలో ఇంకొకరిని భాగస్వాములుగా చేయరాదు."

---

1. అల్ ఆరాఫ్, ఆయత్ - 55
2. అల్ ఆరాఫ్, ఆయత్ - 29
3. ఆలె ఇమ్రాన్, ఆయత్ - 175
4. అల్ కహఫ్, ఆయత్ - 110



### 3. తవక్కుల్

అల్లాహుతఆలా ఇలా ఉపదేశించాడు :

وَعَلَى اللّٰهِ فَتَوَكَّلُوْٓا اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ [5]

"మీరు విశ్వాసులు అయితే అల్లాహ్ మీదనే భారము వేయండి."

### 4. భయము, భక్తి

అల్లాహుతఆలా ఇలా ఆదేశించాడు :

اِنَّهُمْ كَانُوْا يُسٰرِعُوْنَ فِى الْخَيْرٰتِ وَ

يَدْعُوْنَنَا رَغَبًا وَّرَهَبًا ۭ وَكَانُوْا لَنَا خٰشِعِيْنَ [6]

"వారు సత్ కార్యములలో తొందరపడేవారు, వారు శ్రద్ధతోనూ భయముతోనూ మమ్ములను ప్రార్థించేవారు, మా పట్ల వినమ్రులయి ఉండేవారు."

### 5. సహాయము అర్థించుట, ఆపదలో ఆదుకోమని వేడు కొనుట

అల్లాహుతఆలా దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా తెలిపాడు :

[7] اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ

"మేము నిన్నే ఆరాధించెదము, నీ సహాయమే కోరెదము."

ఇందుకు సంబంధించి ఒక హదీసు ద్వారా ప్రవక్త (సల్లం) గారు ఇలా ఉపదేశించినట్లు తెలుస్తున్నది :

[8] اذا استعنت فاستعن بالله

"నీవు సహాయము అర్థించినట్లైతే కేవలం అల్లాహ్‌నే సహాయము అర్థించుము."

---

5. అల్ మాయిదా, ఆయత్ - 23
6. అల్ అంబియా, ఆయత్ - 90
7. అల్ ఫాతిహా, ఆయత్ - 4
8. ముస్నద్ అహ్మద్, సునన్ తిర్మిజి

## 6. శరణు ఇవ్వమని కోరుట

అల్లాహుతఆలా ఇలా తెలిపారు :

[9] قُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ ۝١

"ఓ ప్రవక్తా! సర్వజనుల సృష్టికర్త, ప్రభువు (అయిన అల్లాహ్) శరణు వేడుకొంటున్నానని చెప్పు."

## 7. సజ్దా మరియు రుకూ చేయుట

అల్లాహుతఆలా ఇలా తెలిపాడు :

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا ارْكَعُوا وَاسْجُدُوا وَاعْبُدُوا
رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُونَ [10]

"విశ్వాసులారా! మీ ప్రభువును ఆరాధించండి. రుకూ, సజ్దాలు చేయండి, మంచిపనులు చేయండి, బహుశా మీరు సాఫల్య భాగ్యాన్ని పొందెదరు."

ఇలాగే మరో దైవ సందేశము ఇలాగున్నది:

وَادْخُلُوا الْبَابَ سُجَّدًا [11]

"సజ్దా చేయు స్థితిలో లోనికి ప్రవేశించండి."

- అనగా తలలు దించుకుని వినమ్రులయి ప్రవేశించమని దివ్య ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు తెలిపారు.

## 8. ప్రజల మధ్య కలుగు ప్రతి విభేదములోను అల్లాహ్ నుంచి అవతరించిన చట్టాలనే ఆధారముగా పరిగణించ వలెను.

అల్లాహుతఆలా ఇలా ఆదేశిస్తున్నాడు :

[12] فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ

9. అన్నాస్, ఆయత్ - 1

10. అల్‌హజ్, ఆయత్ - 77

11. అల్‌బఖర, ఆయత్ - 58

12. అన్నిసా, ఆయత్ - 65



"ప్రజలు తమ పరస్పర విభేదముల విషయంలో (ఓ ప్రవక్తా! న్యాయము కొరకు నిన్ను సంప్రదించనంత వరకు దేవుని సాక్షిగా వారు విశ్వాసులే కారు."

[13] ثُمَّ لَا يَجِدُوا فِي أَنْفُسِهِمْ حَرَجًا مِمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا

"తరువాత నీ తీర్పుపైన వారి మనసులలో ఎలాంటి సంకోచము కలుగ కూడదు, (నీ తీర్పును) పూర్తిగా అంగీకరించవలెను."

ఇది సత్ కార్యములకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటివి మరెన్నో విషయములు ఉన్నాయి.

## రెండవ మూలసూత్రము

దివ్య ఖుర్‌ఆన్ ద్వారా తెలిసిన దైవాదేశాలు, మరియు దైవ ప్రవక్తగారి నుంచి అందిన సహీహ్ హదీస్‌ల[14] మూలంగా మతాన్ని తెలుసుకోవాలి.

ఆ మహానుభావుడే కడ ప్రవక్త, అల్లాహుతఆలా (దివ్య) ఖుర్‌ఆన్‌ను ఆయనపై అవతరింపచేసాడు. దాన్ని బాగా చదివి దాని ప్రకారము నడుచుకోవలెను. ఇదియే వెలుగుబాట, కాంతిని వెదజల్లే సాధనము.

ఇస్లామే మానవుల నిజధర్మము. హజరత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవక్తగా నియమింపబడ్డ తరువాత ఇస్లాం తప్ప మరో నిజ ధర్మము లేదు అనే దానికి ఆధారము ఇలా ఉంది :

وَمَنْ يَبْتَغِ غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ ۚ
وَهُوَ فِي الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ [15]

"ఎవరైతే ఇస్లాం తప్ప మరో మతాన్ని స్వీకరించునో అది ఒప్పుకొనబడదు. అలాంటివాడు పరలోకంలో నష్టపోయే వారిలో చేరిపోతాడు."

అల్లాహుతఆలా ఇస్లాం ద్వారా అన్ని మతాలను అంతము చేసాడు. తన దాసులకిదే నిజ ధర్మమని అంగీకరించాడు, (ఇష్టపడ్డాడు) దీనిలో ఎలాంటి మార్పు, చేర్పు రానీయకుండా భద్రంగా కాపాడే బాధ్యత వహించాడు.

13. అన్నిసా, ఆయత్ - 65

14. నిజమైన హదీస్ ప్రవక్తగారి తరువాత కల్పించినటువంటిది కాదు. ఇలా సృష్టించిన దాన్ని "మౌజూ" హదీస్ అని అంటారు.

15. ఆలె ఇమ్రాన్, ఆయత్ - 85

ఈ వాస్తవానికి ఆధారము దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా ఉన్నది :

إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ [16]

"దివ్య ఖుర్‌ఆన్‌ను దించినది మేమే, దాన్ని భద్రంగా కాపాడే బాధ్యత కూడా మాదే."

وَأَنزَلْنَا إِلَيْكَ الْكِتَابَ بِالْحَقِّ [17]

" మేమే (ఓ ముహమ్మద్!) నీపైన సత్యముతో కూడిన ఖుర్‌ఆన్‌ను దించినది."

الْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ
نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا [18]

"ఈ రోజే మీ మతాన్ని మీ కొరకు పూర్తిచేసాను, నా (ఈ) సంపదను పరిపూర్ణముగా చేసితిని. ఇస్లాంను మీ కొరకు, మతంగా ఒప్పుకొనుచున్నాను."

وَمَا أَرْسَلْنَاكَ إِلَّا كَافَّةً لِّلنَّاسِ بَشِيرًا وَنَذِيرًا [19]

"ఓ ప్రవక్తా! మిమ్ములను మేము సర్వజనులకు శుభవార్త తెలిపే వానిగాను (ఆపద నుంచి) భయపెట్టే వానిగాను నియమించి పంపాము."

---

*15. అల్ హిజ్ర్, ఆయత్ - 9*

*16. అల్ మాయిదా,*

*18. అల్ మాయిదా, ఆయత్ - 3*

*19. సూరయె సబా - 28*



# మత విభాగాలు

ఇస్లాం మూడు భాగాలు కలిగి యుండును :

1. ఇస్లాం 2. ఈమాన్ 3. ఇహ్‌సాన్

ఇస్లాం అనగా అల్లాహ్‌కే వశమయిపోవడము. సర్వము ఆయనకే అర్పించడము, ఆయన సేవ చేయడము. అల్లాహ్‌కు మరెవరినీ సాటి కల్పించక పోవడము. ఇస్లాం అంటే విశ్వాసము, దాని ప్రకారము అమలు చేయుట అని అర్థము. అల్లాహ్ సేవయే మహాభాగ్యమని మనసారా ఒప్పుకోవడము.

ఇస్లాముకు మూల స్తంభాలు ఐదు, దానిపైన విశ్వాసముంచి, వాటి ప్రకారము మనం నడుచుకోవలెను. (ప్రవర్తించవలెను).

**మొదటి స్తంభము :**

షహాదతే లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్

అల్లాహ్ తప్ప మరెవ్వడు ఆరాధనకు అర్హుడు కాదని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం చెప్పడము, మనసారా ఒప్పుకోవడము. లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటే అల్లాహ్ తప్ప మరెవ్వరూ దేవుడు కాడు. లా ఇలాహ అనే వాక్యము అల్లాహ్ తప్ప పూజింపబడే ఇతర దైవాలందరిని ఖండించింది, ఎందుకంటే వారందరు నిజదేవుళ్ళు కారు. అల్లాహ్ తప్ప ఆరాధించబడే ఇతర దైవాలు మిథ్యా దైవాలే. ఇల్లల్లాహ్ అనే పదాలు అల్లాహ్ వాస్తవంగా దేవుడని ఆరాధనకు ఆయన ఒక్కడే అర్హుడు అని రూఢీ చేస్తున్నాయి.

అష్‌హదు అన్న ముహమ్మదుర్ రసూలుల్లాహ్ అనే వాక్యానికి అర్థమేమిటంటే ముహమ్మద్ ప్రవక్తగారు తెలిపిన (సూత్రాలు, ఆచారాలు) అన్నియు నిజమని చాటి చెప్పడం, ఆ మహానుభావుడు ఆజ్ఞాపించినవి పాటించి, వద్దన్న ప్రతి దానికిని దూరమవడము, అలాగే షరీఅత్ ఇస్లాం చెప్పిన ప్రకారమే అల్లాహ్‌ను ఆరాధించవలెను.

ఇలా ఈ షహాదత్‌కు ఆధారము అల్లాహ్ చెప్పిన ఈ వాక్యములు:

شَهِدَ اللَّهُ أَنَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ وَالْمَلَائِكَةُ وَأُولُو الْعِلْمِ قَائِمًا بِالْقِسْطِ [1]

"తాను తప్ప మరొక దేవుడు లేడు అనే సత్యానికి స్వయముగా అల్లాహ్‌యే సాక్ష్యము ఇచ్చెను. దేవదూతలు, సమస్త పండితులు కూడా ఆ మహా శక్తిమంతుడు తప్ప మరొక దేవుడు లేడని నిజాయితీగా, న్యాయముగా సాక్ష్యమిచ్చిరి."

لَقَدْ جَاءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ عَلَيْهِ مَا عَنِتُّمْ

حَرِيصٌ عَلَيْكُم بِالْمُؤْمِنِينَ رَءُوفٌ رَّحِيمٌ [2]

"చూడండి. మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చెను. ఆయన స్వయంగా మీలోని వాడే. మీరు నష్టానికి గురికావడమనేది ఆయనకు కష్టము కలిగించును. ఆయన మీ సాఫల్యాన్ని ఎంతో కోరేవాడు. విశ్వాసులపై ఆయనకు ఎంతో ప్రేమ, కరుణ ఉన్నవి."

## రెండవ స్తంభము :

ఐదు నమాజులు. ఇస్లాము చట్టరీత్యా ఏ కొరత లేకుండా ప్రతి రోజూ క్రమము తప్పకుండా ఐదువేళల నమాజులు సల్పడము.

## మూడవ స్తంభము : జకాత్ (విధి దానము)

పైన వివరింపబడ్డ వాటికి ఆధారము :

وَمَا أُمِرُوا إِلَّا لِيَعْبُدُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ حُنَفَاءَ

وَيُقِيمُوا الصَّلَاةَ وَيُؤْتُوا الزَّكَاةَ [3]

"వారు అల్లాహ్‌ను ఆరాధించాలని పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని ఆయనకే ప్రత్యేకించుకోవాలని, నమాజును స్థాపించాలని, జకాత్ ఇస్తూ ఉండాలని మాత్రమే ఆదేశించడము జరిగినది."

---

1. ఆలె ఇమ్రాన్, ఆయత్ -18

2. అత్తౌబహ్, ఆయత్ - 128

3. అల్ బయ్యినహ్, ఆయత్ - 5



## నాలగవ స్తంభము :

రోజా (ఉపవాసము). ఇందుకు ఆధారము ఈ దైవ ఆదేశము.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا

كُتِبَ عَلَى الَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ [4]

"ఓ విశ్వాసులారా! పూర్వ జనులపై నిర్ణయించిన ప్రకారమే మీకు ఉపవాసము నిర్ణయించబడ్డది, బహుశా అల్లాహ్‌కు మీరు భయపడెదరు."

شَهْرُ رَمَضَانَ الَّذِي أُنزِلَ فِيهِ الْقُرْآنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنَاتٍ

مِّنَ الْهُدَىٰ وَالْفُرْقَانِ ۚ فَمَن شَهِدَ مِنكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ [5]

"రమజాన్ నెలలోనే ఖుర్‌ఆన్ అవతరించినది. అందులో ప్రజలకు మార్గదర్శకము, రుజుమార్గము చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశములు కలవు. కనుక ఇకనుండి రమజాను నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసముండవలెను."

## ఐదవ స్తంభము :

హజ్ (కాబా యాత్ర). ఇందుకు ఆధారము:

وَلِلَّهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا [6]

"ప్రజలలోని ఏ ఒక్కరికైన శక్తి, వీలు కలిగినచో అల్లాహ్ కోసము బైతుల్లాహ్ హజ్ చేయుట వారి ధర్మము."

## ఈమాన్ (విశ్వాసము)

1. నోటి మాటలతో ఒప్పుకోవడము. 2. అమలు (ఆరాధన, విధేయత) చేయడము. 3. హృదయపూర్వక విశ్వాసము. ఈ మూడు సాధనాల కలయికను ఈమాన్ అని అంటారు. ఈమాన్ పుణ్యకార్యములతో పెరుగును, పాపకార్యములతో తరుగును. కావున అల్లాహుతఆలా ఈ విధంగా ఆదేశించాడు :

وَإِذَا مَا أُنزِلَتْ سُورَةٌ فَمِنْهُم مَّن يَقُولُ أَيُّكُمْ زَادَتْهُ هَٰذِهِ إِيمَانًا

فَأَمَّا الَّذِينَ آمَنُوا فَزَادَتْهُمْ إِيمَانًا وَهُمْ يَسْتَبْشِرُونَ [7]

---

4. అల్ బఖర, ఆయత్ - 183

5. అల్ బఖరా, ఆయత్ - 185

6. ఆలి ఇమ్రాన్, ఆయత్ - 97

7. సూరయే తౌబా, ఆయత్ - 124

"(ఖుర్ఆన్) సూరా అవతరించినప్పుడల్లా వారిలోని కొందరు ఇలా అనేవారు : 'దీనివలన ఎవరి ఈమాను (విశ్వాసము) పెరిగినది?' ఔను, విశ్వాసుల ఈమాన్ పెరిగింది. వారే (దీనిపట్ల) సంతోషపడేవారు."

దైవప్రవక్తగారు ఈ విధముగా అన్నారు :

والإيمان بضع وسبعون شعبة أعلاها قول لا إله إلا الله وأدناها إماطة الأذى عن الطريق، والحياء شعبة من الإيمان [8]

"ఈమాన్ (విశ్వాసం)కు డెబ్బైకి మించి శాఖలు ఉన్నాయి. అందులో పైభాగము, లా ఇలాహ ఇల్లల్లాహు (అల్లాహ్ తప్ప మరెవరూ ఆరాధనకు అర్హుడు కాదు). క్రిందిభాగము, చెడు (వస్తువును)ను దారి నుంచి తొలగించుట. మరియు సిగ్గు (లజ్జ) ఈమానులోని శాఖలే."

ఈమాను స్తంభాలు ఆరు, అవి ఈ విధంగా కలిగి యున్నాయి :

**1. అల్లాహ్‌పై విశ్వాసము** : ఆయనే విశ్వమును సృష్టించినది. సర్వలోకాధికారి, (ప్రభువు) అందరికి (ఆ మహానుభావుడు) తప్ప మరో దేవుడు, ఆరాధ్యుడు లేనేలేడు.

**2. దైవదూతలపై విశ్వాసము** : అల్లాహ్ తన దూతలను నూర్ (కాంతి)తో సృష్టించెను. అల్లాహ్ విధేయత (సేవ, మాట వినడము) కొరకే వారు అంకితమైపోయారు. అల్లాహ్ ఆజ్ఞను ఎన్నడూ కాదనరు. చెప్పినవన్నీ చేస్తూ ఉంటారు.

**3. దైవగ్రంథములపై విశ్వాసము** : ప్రవక్తలు అల్లాహ్ నుంచి అందుకున్న గ్రంథాలు నిజమేనని విశ్వాసముంచుట. అందులోని తౌరాత్ ప్రవక్త మూసా (అలైహిస్సలాం)పై అవతరించినది. ఇంజీల్ ప్రవక్త ఈసా (అలైహిస్సలాం) తన ప్రభువు అల్లాహ్ దగ్గర నుంచి పొందారు. అంటే అవి వారిపై అవతరించేటప్పుడు ఉన్న అసలు గ్రంథాలు. ప్రస్తుతం లభ్యమయ్యే తౌరాత్, ఇంజీల్‌లు వాటితో సమానము కాజాలవు. ఎందుకంటే ఇవి ఎన్నో మార్పులకు, చేర్పులకు గురయి పోయాయి. దానితో వీటి అసలు స్వరూపాలు మారిపోయినవి. "దైవగ్రంథాలలోని చివరి గ్రంథము 'ఖుర్ఆన్'

8. సహీహ్ బుఖారి



ముహమ్మద్ ప్రవక్త గారిపై అవతరించినది. అది అవతరించిన నాటిలాగే ఈ నాటికీ భద్రంగా ఉన్నది. ఎలాంటి మార్పులు, చేర్పులు లేవు. దివ్య గ్రంథములన్నిటిలో ఇది అగ్రస్థాయి కలిగి ఉన్న గ్రంథము.

**4. ప్రవక్తలపై విశ్వాసము (ఈమాను)** : చివరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో సహా అందరూ దైవప్రవక్తలే, వారు, వారి సందేశాలు సంక్షిప్తంగాను, లేక వివరంగాను మనకు తెలిసిన రీతిలో వారిపై విశ్వాసముంచవలెను. వారిలో 25 మందిని ఖుర్ఆన్‌ను ప్రకటించినది, 25 మంది ప్రవక్తల చరిత్ర వివరాలు ఖుర్ఆన్‌లో గలవు.

**5. పరలోక విశ్వాసము** : పరలోక విషయాలు నిజమేనని, దాని గురించి అల్లాహ్ లేక ఆయన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలిపిన అగోచరాలన్నిటిని నమ్మి విశ్వాసముంచవలెను.

**6. అదృష్టంపై విశ్వాసము** : మంచి, చెడు అన్నిటిని సృష్టించింది అల్లాహ్ అని నమ్మవలెను, ప్రపంచంలో నున్న ప్రతి విషయము అల్లాహ్‌కు తెలిసినదే, జరిగే ప్రతి విషయాన్ని వ్రాసివుంచాడు, అన్ని ఆయన అనుకున్న ప్రకారమే జరుగును, ఆయనకు అయిష్టమైనది జరగదు. ప్రకృతిలోని ప్రతి వస్తువును ఆయనే సృష్టించాడు.

పైన కనబరచిన ఈమాన్ స్తంభాలకు ఆధారము దివ్య ఖుర్ఆన్‌లోని ఈ దైవాదేశముల ద్వారా తెలుస్తున్నది :

لَيْسَ الْبِرَّ أَنْ تُوَلُّوا وُجُوهَكُمْ قِبَلَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَلَٰكِنَّ الْبِرَّ مَنْ آمَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَالْمَلَائِكَةِ وَالْكِتَابِ وَالنَّبِيِّينَ [9]

"పుణ్యకార్యము అంటే మీ ముఖములను తూర్పుకు లేక పడమరకు తిప్పుకోవడము కాదు. పుణ్యకార్యము అంటే మనిషి అల్లాహ్‌ను అంతిమ దినమును, దూతలను, అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథమును, ఆయన ప్రవక్తలను మనస్ఫూర్తిగా నమ్మడం."

9. అల్ బఖర , ఆయత్ - 177

إِنَّا كُلَّ شَيْءٍ خَلَقْنَٰهُ بِقَدَرٍ [10]

"విధివ్రాత ప్రకారమే ప్రతి విషయాన్ని సృష్టించాము."

ఈమాన్ స్తంభాలన్నిటిని, లేక అందులో ఏ ఒక్క దేన్నైనా అంగీకరించని వ్యక్తి అన్నిటిని తిరస్కరించినవాడు అవుతాడు. ఇందుకు ఆధారము :

وَمَن يَكْفُرْ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ
وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ فَقَدْ ضَلَّ ضَلَٰلًۢا بَعِيدًا [11]

"అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన ప్రవక్తలను, ఆయన గ్రంథాలను, అంతిమ రోజును ధిక్కరించిన (వాటిపై నమ్మకముంచని) వ్యక్తి మార్గభ్రష్టుడు. పెద్ద అపమార్గానికి గురైనవాడు."

**ఇహ్సాన్**

ఇది ముఖ్యమైన స్తంభము, కాని దాని భాగాలు రెండు, ఒకదానికి మించినది మరొకటి.

**మొదటి భాగము :** నీవు అల్లాహ్‌ను నీ యెదుట నిలబడుస్థితిలో ఎలా ఆరాధిస్తావు అదే ప్రకారంగా (ఎల్లప్పుడు) అల్లాహ్‌ను ఆరాధించవలెను.

**రెండవ భాగము :** అల్లాహ్ నిన్ను చూస్తున్నాడని నమ్మకము (విశ్వాసము) ఉంచి ఆయన్ని ఆరాధించ (పూజించ) వలెను.

పైన కనబరచిన మూడు విధాల ఈమాను స్తంభాలకు హదీసు ఆధారము : "హదీసె జిబ్రీల్" అనబడు ఈ హదీసు ప్రవక్త అనుచరులు హజరత్ ఉమరు (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు :

ఒక సందర్భాన మేము అల్లాహ్ ప్రవక్త సన్నిధి (సభ)లో కూర్చుని యుంటిమి. అకస్మాత్తుగా తెల్లటి దుస్తులు ధరించి, నల్లని కురులుగల ఒక వ్యక్తి మా ముందు ప్రత్యక్షమయ్యెను, అతను ప్రయాణము చేసినట్లు ఏ చిహ్నాము లేదు. మరియు మాలో ఎవ్వరూ అతన్ని గుర్తుపట్టలేదు. ఆ గుర్తు తెలియని వ్యక్తి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి వద్ద కూర్చుండెను. తన మోకాళ్ళు ఆయన మోకాళ్ళకు తగిలించి, ఆయన తొడలపై తన హస్తాలను వుంచి ఇలా ప్రశ్నించెను :

---

*10. అల్ ఖమర్, ఆయత్ - 49*

*11. అన్ నిసా, ఆయత్ - 136*



"ఓ ముహమ్మద్ ప్రవక్తా! ఇస్లాం అనగా ఏమిటి?"

దానికి ప్రవక్తగారు ఇలా సెలవిచ్చారు :

"ఇస్లాం అంటే అల్లాహ్ తప్ప మరెవ్వరూ ఆరాధనకు అర్హుడు కాడు (దేవుడు కాజాలడని), ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త అని మనస్సాక్షిగా అంగీకరించడమూ, మరియు ప్రతిరోజు (ఐదు వేళల) నమాజు సలపడము, జకాత్ (విధి దానము) ఇవ్వడము. రమజాను నెల అంతా ఉపవాసముండడము. స్తోమత ఉంటే హజ్ (కాబా యాత్ర) చేయడము."

అప్పుడు "అవునండి మీరు నిజమే పలికితిరి" అని ఆ బాటసారి చెప్పెను.

ఇది విన్న మేము మొదట ప్రశ్నించి, ఆ తరువాత చెప్పిన దాన్ని నిజమేనని ధృవపరచడము చూసి మేము ఆశ్చర్యపోయామని ఉమరు వారు చెప్పిరి.

తరువాత (ఆ బాటసారి) ఈమాన్ అనగానేమని ఆ మహానుభావుణ్ణి ప్రశ్నించెను? అందుకు బదులుగా ప్రవక్తగారు ఇలా చెప్పిరి:

ఈమాన్ అంటే అల్లాహ్, మరియు అతని దూతలు, దివ్య గ్రంథాలు, ప్రవక్తలు, పరలోకము నిజమేనని విశ్వసించవలెను, అలాగే మంచి, చెడులు విధివ్రాతలని నమ్మవలెను.

"ఔనండి, మీరు చెప్పినది నిజమేన"ని (ఆ బాటసారి) మరలా చెప్పెను (ధృవపరచెను).

తరువాత "ఇహ్సాన్" గురించి ప్రశ్నించగా ప్రవక్తగారు ఇలా చెప్పారు: "అల్లాహ్ నీ ముందు ప్రత్యక్షమై ఉండి, ఆయన్ని నీవు చూస్తూ ఉన్నట్లు ఆరాధించవలెను. ఒకవేళ నీవు ఆయన్ను చూడలేనిచో ఆయన (తప్పకుండా) నిన్ను చూస్తున్నాడు అని భావించవలెను."

మరలా "ఖియామత్" (తుది రోజు, పరలోకము) గురించి తెలుపమని విన్నవించగా ప్రశ్నించే వ్యక్తికి ఎంత తెలుసునో అంతకుమించి (ఈ విషయము) ప్రశ్నించబడే వ్యక్తికి తెలియదని ప్రవక్తగారు సెలవిచ్చారు.

కాని దాని గుర్తులు[12] తెలుపమని అడిగినప్పుడు మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలిపారు :

"బానిస స్త్రీ తన యజమానిని ప్రసవించినప్పుడు మరియు

---

*12. అనగా ప్రపంచ వినాశనానికి ముందు జరిగే కొన్ని మహత్తర సంఘటనలు*

నిరుపేదవాడు వట్టి కాళ్లతోను,[13] వస్త్రములు ధరించకుండా నగ్న స్థితిలో జీవించవలసినవారు, గొర్రెలు మేపేవారు అద్భుత భవనాలు, పెద్ద పెద్ద అంతస్తులతో కట్టించి జీవిత సుఖాలను అనుభవించునప్పుడు (లోక వినాశనాన్ని ఎదురుచూడు)."

తరువాత ఆ వ్యక్తి అక్కడ నుంచి వెడలపోయెను. కాస్త ఆగిన తరువాత, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా అన్నారు :

"ఓ ఉమర్! ఆ ప్రశ్నించు వ్యక్తి ఎవరైంది నీకు తెలుసునా?"

అప్పుడు నేను అన్నాను : అల్లాహ్, మరియు అతని ప్రవక్త ఇద్దరికే బాగా తెలుసును.

మరలా ప్రవక్తగారు ఇలా అన్నారు : "ఆయన జిబ్రీల్ (అలైహిస్సలాం). మీకందరికి మతం (విషయాలు, ఆచారాలు) నేర్పుటకు వచ్చారు."[14]

**మూడవ సూత్రము**

ప్రతి మానవుడు తన ప్రవక్త గురించి తెలుసుకోవలెను. ఆయన హజరత్ ముహమ్మదు (సల్లల్లాహు అలైహి వసల్లం). ఆయన తండ్రి అబ్దుల్లా, తాత అబ్దుల్ ముత్తలిబ్, ముత్తాత హాషిమ్. ఇది ఆయన పేరు మరియు వంశావళి.

హాషిం ఖురైష్‌కు చెందినవాడు. ఖురైషు తెగ అరేబియా జాతికి చెందినది. ప్రవక్త హజరత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) గారి కుమారుడు ఇస్మాయీల్ (అలైహిస్సలాం) వంశమునకు చెందినవారు అరబ్బులు.

మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు మక్కా నగరాన కాబతుల్లాపై యమన్ రాజు ఏనుగులతో దండెత్తిన సంవత్సరాన జన్మించిరి. ప్రవక్త హజరత్ ఈసా (అలైహిస్సలాం) పుట్టిన 571 సంవత్సరాల తరువాత మన ప్రవక్తగారు ప్రభవించిరి. మక్కా నగరములో ఉన్నప్పుడే ప్రవక్తగా ఎన్నుకోబడ్డారు, తరువాత అక్కడ నుంచి 13 సంవత్సరాల తరువాత మదీనా నగరానికి వలస వచ్చారు. ఆయన ప్రవక్త అయిన సందర్భమున దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ ఆయతులు అవతరించాయి:

---

*13. చెప్పులు (కాళ్ళజోళ్ళు) లేకుండా.*

*14. సహీ ముస్లిం (8/30-38)*



اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِىْ خَلَقَ ۚ خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ [15]

"(ఓ ముహమ్మద్!) సర్వసృష్టికర్త అయిన నీ ప్రభువు పేరుతో పఠించు. ఆయన మానవుల్ని గడ్డకట్టిన రక్తముతో సృష్టించెను."

اِقْرَاْ وَرَبُّكَ الْاَكْرَمُ ۝٣ الَّذِىْ عَلَّمَ بِالْقَلَمِ ۝٤

"పఠించు, నీ ప్రభువు పరమ దయాళువు, కలము ద్వారా జ్ఞానము నేర్పెను."

عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ۝٥

"మనిషికి అతనెరుగని జ్ఞానాన్ని ప్రసాదించెను."

దీన్ని వహీ[16] అంటారు. ఆ తరువాత ఈ రెండు ఆయత్‌లు అవతరించాయి : [17]

يٰۤاَيُّهَا الْمُدَّثِّرُ ۝١ قُمْ فَاَنْذِرْ ۝٢ وَرَبَّكَ فَكَبِّرْ ۝٣

"ఓ కంబళి కప్పుకున్నవాడా, లెమ్ము, లేచి హెచ్చరించుము. నీ ప్రభువు ఘనతను చాటుము."

ఆయన ఈ సందేశము ద్వారా ప్రజలందరి వైపు ప్రవక్త పదవితో పంపబడ్డారు.ఆ మహానుభావుడు అందరికి ప్రవక్త అనే దానికి (ఆధారము) ఈ దైవాదేశములు.

قُلْ يٰۤاَيُّهَا النَّاسُ اِنِّىْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ جَمِيْعًا [18]

"వారికి చెప్పు, ప్రజలారా! నేను మీ అందరి వద్దకు అల్లాహ్ ప్రవక్తగా నియమింపబడి వచ్చాను."

---

*15.అల్ అలఖ్, ఆయత్ - 1 నుంచి 5*

*16. అల్లాహ్ వద్ద నుంచి ప్రవక్తలు ఖుర్‌ఆన్ ఆయత్‌లు మరియు సందేశాలను అందుకునే పద్ధతి "వహీ" అనబడును.*

*17. అల్ ముద్దస్సిర్, ఆయత్ - 1,2*

*18. అల్ ఆరాఫ్, ఆయత్ - 158*

وَمَآ أَرْسَلْنٰكَ إِلَّا كَآفَّةً لِّلنَّاسِ بَشِيرًا وَّنَذِيرًا [19]

"(ప్రవక్తా!) మేము నిన్ను సర్వమానవులకు శుభవార్త అందజేసేవానిగా, హెచ్చరించేవానిగా నియమించి పంపితిమి."

ఆయన ఆదర్శమూర్తి. అంటే అన్ని రకాల మంచి చెడులు, పాప పుణ్యాలు ప్రజల దృష్టికి తెచ్చిరి. వారికి బాగా తెలిపిరి. మదీనా షరీఫ్‌కు వలస వచ్చిన తరువాత 10 సంవత్సరాల పాటు ఆయన జీవించారు. అల్లాహ్ తన ఈ మతాన్ని పూర్తి చేసిన తరువాతనే ఆయన మరణించారు. అప్పుడు ఆయన వయస్సు 63 సంవత్సరములు. ప్రతి మంచి వస్తువును తన ఉమ్మతీయులకు తెలిపిరి. ప్రతి చెడు గురించి వారిని హెచ్చరించిరి. మక్కా షరీఫ్ నుంచి మదీనా షరీఫ్‌కు వలస వచ్చిరి. ప్రవక్తలందరికి తుది ప్రవక్త ఆయనే. ఆయన తరువాత ప్రవక్త లేడు (రాడు). కావున అల్లాహ్ ఇలా తెలియజేసెను :

مَا كَانَ مُحَمَّدٌ أَبَآ أَحَدٍ مِّن رِّجَالِكُمْ وَلٰكِن

رَّسُولَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ۗ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيمًا [20]

"ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మీలో ఎవరికీ తండ్రికారు, కాని ఆయన అల్లాహ్ ప్రవక్త, ప్రవక్తల పరంపరను ముగించేవారు, చివరి ప్రవక్త, ప్రతి విషయము అల్లాహ్‌కే తెలుసును."

ఆయన చరిత్ర, జీవన రీతులను పరిశీలించిన వారికి ఆయనే ప్రవక్త అని బాగా తెలుసును కాబట్టి ఆయన అల్లాహ్ నియమించిన ప్రవక్తేనని ఒప్పుకోక తప్పదు. ఆయన బోధలను పరిశీలించిన వారు ఆయన ప్రవక్తృత్వాన్ని పూర్తిగా ఒప్పుకుంటారు. అల్లాహ్ దగ్గర నుంచి తెలిసిన ప్రతి (మాట) సందేశము నిజమేనని తృప్తిపడతారు.

హిజ్రత్ (వలస) చేయడం ప్రవక్తగారి సున్నతు (సంప్రదాయం).

హిజ్రత్ అంటే, కాఫిర్ల[21] పరిపాలన (రాజ్యము) నుంచి ఇస్లాం రాజ్యానికి తరలి వెళ్లడం అన్నమాట. వలస చేయడాన్ని అరబ్బీ భాషలో హిజ్రత్ అంటారు.

19. సబా, ఆయత్ - 28

20. అల్ అహ్జాబ్, ఆయత్ - 40

21. తిరస్కారి, అవిశ్వాసి. వాస్తవము తెలిసి కూడా అంధకారములో పడినవాడు.



హిజ్రత్ అంతము కాలేదు. ఎల్లప్పటికీ కొనసాగును. మానవుడు తౌబా (పశ్చాత్తాపము, పాపమన్నింపు) కోరే వరకు స్థిరమై ఉండును. సూర్యుడు పడమర నుంచి ఉదయించే వరకు తౌబా సమయం మిగిలియుండును.

మనిషికి శ్రేయస్కర జీవితమేమిటంటే ఎక్కడైతే ఇస్లాం ఆచారాలు పాటిస్తారో వెతికి అక్కడికి చేరుకోవడము. ఇలా చేస్తే దానివల్ల అక్కడ అతను తన మత కార్యకలాపాలు, అల్లాహ్ ఆరాధనలు నిర్భయంగా, ప్రశాంతంగా పాటించవచ్చును. ఇస్లాం మతం వైపు ఇతరులను ఆహ్వానించవచ్చును. అవసరమయినపుడు అల్లాహ్ కోసం పోరాటము చేసి ధర్మాన్ని నెలకొల్ప వచ్చును. ముస్లిములు శరీరాత్మకంగా ఓ చోట చేరడం వల్లను, ఒకే మాటపై నిలబడడమును వారి అభిప్రాయాలు, శక్తులు ఏకమవడం వల్లను ఇస్లాంకు, దాన్ని పాటించే ముస్లిములందరికి ఒక గొప్ప శక్తి ఏర్పడును. ఇందుకే అల్లాహ్ హిజ్రత్ అనే ధర్మవలసను విధించాడు. దాన్ని తిరస్కరించినవానికి నరకబాధలు కలుగునని భయపెట్టాడు.

కావున అల్లాహ్ ఇలా తెలిపాడు :

إِنَّ الَّذِينَ تَوَفّٰهُمُ الْمَلٰٓئِكَةُ ظَالِمِيٓ أَنفُسِهِمْ قَالُوا فِيمَ كُنتُمْ ۖ

قَالُوا كُنَّا مُسْتَضْعَفِينَ فِي الْأَرْضِ ۚ قَالُوٓا أَلَمْ تَكُنْ أَرْضُ اللّٰهِ وٰسِعَةً

فَتُهَاجِرُوا فِيهَا ۚ فَأُولٰٓئِكَ مَأْوٰهُمْ جَهَنَّمُ ۖ وَسَآءَتْ مَصِيرًا ﴿٩٧﴾

إِلَّا الْمُسْتَضْعَفِينَ مِنَ الرِّجَالِ وَالنِّسَآءِ وَالْوِلْدٰنِ لَا يَسْتَطِيعُونَ

حِيلَةً وَلَا يَهْتَدُونَ سَبِيلًا ﴿٩٨﴾ فَأُولٰٓئِكَ عَسَى اللّٰهُ

أَن يَعْفُوَ عَنْهُمْ ۚ وَكَانَ اللّٰهُ عَفُوًّا غَفُورًا [22]

"తమ ఆత్మలకు అన్యాయం చేసుకుంటూ ఉండే వారి ప్రాణాలను తీసి, వారిని ఇదేమిటి మీ పరిస్థితి ఇలా ఉన్నది" అని అడిగిరి దేవదూతలు. వారు ఇలా సమాధానము చెప్పిరి : "మేము భూమిపైన బలహీనులుగా, నిస్సహాయులముగా ఉండేవారము." దానికి దేవదూతలు "అల్లాహ్ భూమి విశాలముగా లేదా మీరు వలసపోవడానికి?" అని అడిగిరి. వారి నివాసము నరకం. అది మహాచెడ్డ నివాసము. అయితే నిజముగానే నిస్సహాయులై

22. అన్నిసా 97-99

బయలుదేరటానికి ఏ మార్గమూ, ఏ సాధనములేని పురుషులను, స్త్రీలను, పిల్లలను అల్లాహ్ క్షమించవచ్చును. అల్లాహ్ ఎక్కువగా క్షమించేవాడు, మన్నించేవాడు."

ఇదివరకు సమాధిలో మానవుడు ప్రశ్నించబడే వివరాలు మీకు తెలియచేసాము, దాని నమ్మకము తరువాత ఇహలోక జీవితలములో చేయవలసిన పుణ్యకార్యాలు కూడా వివరించాము. సమాధి ప్రశ్నలకు మంచి సమాధానమిచ్చినచో ప్రపంచ జీవితంలో సాఫల్యము, పరలోకములో ముక్తి కలుగునని మీకు తెలిపాము. సమాధిలో ప్రశ్నించబడే ప్రశ్నలే మరలా మరొక విధంగా ఖియామత్ (న్యాయవిచారణ) రోజున మానవుడు ప్రశ్నించబడును. ఆ ప్రశ్న ఇలా ఉండును:

**1. దేవుని గురించి ప్రశ్న**

అల్లాహ్ ఒక్కడే అని నమ్మకముంచి, ఆయన్నే ఆరాధించినవాడు సుఖపడతాడు. శిక్షకు దూరమవుతాడు. ఇలా చేయనివాడు యాతనకు గురవుతాడు.

తౌహీద్ (ఏకదైవారాధనను) అనగా అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించ వలెను. తన ప్రవక్త ద్వారా పంపిన (ఇస్లాం) చట్టాల ననుసరించి అల్లాహ్‌కే తన విధేయతను ప్రత్యేకించి ఆరాధించవలెను. పేరు ప్రఖ్యాతులకు ఆశపడకుండా నిత్యము కపటము లేకుండా ఆయన్నే పూజించవలెను. ఎవరినీ ఆయనకు సాటి కల్పించకూడదు.

అల్లాహ్ శక్తిలో ఎవరినైనా భాగస్వాములుగా చేసినను, కపటానికి పాలుపడినను, లేక అల్లాహ్ విధించిన రీతిని విడనాడి వేరే విధంగా ఆరాధించినను దానివల్ల ఏ ప్రయోజనం లేదు. ఆ భక్తి వానిని పరలోకంలో కాపాడదు. కావున అల్లాహ్ ఈ విధంగా తెలిపాడు :

وَأُزْلِفَتِ الْجَنَّةُ لِلْمُتَّقِينَ

"స్వర్గము దైవభీతిగల వారి దగ్గరకు తీసుకురాబడును."

وَبُرِّزَتِ الْجَحِيمُ لِلْغَاوِينَ

"నరకము మార్గము తప్పినవారి ముందు తెరవబడును."

أَيْنَ مَا كُنتُمْ تَعْبُدُونَ ۝ مِن دُونِ اللَّهِ هَلْ يَنصُرُونَكُمْ أَوْ يَنتَصِرُونَ ۝

"అల్లాహ్‌ను వదలి మీరు ఆరాధించే దైవాలు ఇప్పుడెక్కడున్నాయి? అని మీకేమైనా సహాయము చేస్తున్నాయా? లేక తమను తాము కాపాడు కుంటున్నాయా? అని అడగబడును."



فَكُبْكِبُوا فِيهَا هُمْ وَالْغَاوُونَ ۝ وَجُنُودُ إِبْلِيسَ أَجْمَعُونَ ۝

"తరువాత ఆ దైవాలు, మార్గము తప్పిన ఈ మానవులు, ఇబ్లీసు సైన్యము, అందరూ అందులోకి ఒకరి మీద ఒకరు పడేలాగు త్రోయ బడుదురు."

قَالُوا وَهُمْ فِيهَا يَخْتَصِمُونَ ۝ تَاللَّهِ إِن كُنَّا لَفِي ضَلَالٍ مُّبِينٍ ۝ إِذْ نُسَوِّيكُم بِرَبِّ الْعَالَمِينَ [23]

'వారంతా అక్కడ పరస్పరం పోట్లాడుకుంటారు. మార్గము తప్పిన ఈ మానవులు (తమ దైవాలతో) ఇలా అంటారు : "దేవుని సాక్షిగా! సర్వలోకాల ప్రభువుతో సమానమైన స్థానాన్ని మీకు ఇచ్చినప్పుడు మేము స్పష్టమైన మార్గభ్రష్టత్వానికి గురయ్యాము."

అలాగే ఈ దైవ సందేశము :

أَمْ لَهُمْ شُرَكَاءُ فَلْيَأْتُوا بِشُرَكَائِهِمْ إِن كَانُوا صَادِقِينَ [24]

"వారు నిలబెట్టిన భాగస్వాములెవరైనా వున్నారా? వారు సత్యవంతులైతే వారు తమ భాగస్వాములను (మా ముందు) ప్రవేశపెట్టవలెను."

హజరత్ అబూ సఈద్ ఖుద్రి గారు ప్రకటించిన హదీసు ద్వారా ఈ విధముగా తెలుస్తున్నది. ఆయన అన్నారు :

ఈ విషయాలు నేను దివ్య ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చెపుతుండగా విన్నాను :

"మన ప్రభువు అల్లాహ్ ఖియామత్ నాడు) తన కాలును[25] ప్రదర్శించును. (ఆ దృశ్యాన్ని చూసిన) ప్రతి మోమిన్ స్త్రీ పురుషులు సజ్దా చేయుదురు. అప్పుడు ప్రపంచములో పేరు ప్రఖ్యాతుల కొరకు ఆరాధించు వారు మాత్రము మిగిలిపోతారు. వారు సజ్దా సలుపుటకు ప్రయత్నిస్తారు. కాని వారి వీపు పళ్ళెమువలె గట్టిగా ఉండును." (దాని వలన వారు సజ్దా చేయలేకపోవుదురు).

ఇది బుఖారి, ముస్లిములోని అతి పెద్ద హదీసులో ఒక భాగము.

23. *అష్షుఅరా, ఆయత్, 90-98*

24. *అల్ ఖలం, ఆయత్ - 41*

25. అనగా మోకాలు మరియు పాదమునకు మధ్య నున్న భాగము

**2. అమల్ (ఆచరణ) గురించి ప్రశ్న :** మానవుడు తన విధేయత అల్లాహ్‌కే ప్రత్యేకించి, ఇస్లాం చట్టం ప్రకారము నిత్యం అల్లాహ్‌నే ఆరాధించి, ఆయన బాట నడవవలెను. అలాంటి వ్యక్తి ఖియామత్‌నాడు (పరలోక జీవితంలో) రక్షణకు అర్హుడవుతాడు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు:

حَتّٰٓى اِذَا جَآءُوْ قَالَ اَكَذَّبْتُمْ بِاٰيٰتِىْ وَلَمْ تُحِيْطُوْا بِهَا عِلْمًا
اَمَّاذَا كُنْتُمْ تَعْمَلُوْنَ [26]

"చివరకు అందరూ వచ్చిన తరువాత (వారి ప్రభువు) ఇలా అడుగుతాడు: "మీరు నా వాక్యాలను శాస్త్రీయ పరిశీలన చేయకుండానే తిరస్కరించారు. ఇది తప్ప మీరు చేసిందేమిటి?"

హజరత్ ప్రవక్త (సఅసం) గారి ఉపదేశము ఇలాగున్నది :

لا تزول قدما عبد يوم القيامة حتى يسأل عن عمره فيما
أفناه، وعن علمه ما عمل به، وعن ماله
[27]
من أين اكتسبه وفيما أنفقه، وعن جسمه فيما أبلاه

"ఖియామత్ రోజున ఈ క్రింది విషయాల విచారణ ముగిసే వరకు దాసుడి పాదములు కదలవు. (అనగా అక్కడ నుంచి కదలి వెళ్ళలేడు).

1. తన జీవిత కాలము ఎలా గడిపాడు.
2. తన విద్యను ఎలా ఉపయోగించాడు.
3. ధనాన్ని ఎలా సంపాదించాడు.
4. దాన్ని ఏ దారిలో ఖర్చుపెట్టాడు.
5. తన శరీరాన్ని శక్తి సామర్థ్యాలను ఎందులో ఉపయోగించాడు.

**3. ప్రవక్తల (విధేయత) మాట వినడాన్ని గురించి ప్రశ్న:**

మహాప్రవక్త (సల్లం) గారిని అనుసరించి, వారి అడుగుజాడలలో దైవారాధన చేసిన వ్యక్తి ఆనాడు ముక్తిపొందును. ఇలా చేయని వ్యక్తి "నాకు తెలియదు బాబూ! ఏమో ప్రజలు అనుకొంటూ ఉండగా విన్నాను. అదే నేను చెప్పేసాను" అని అంటాడు.

---

*26. అన్నమ్ల్ ఆయత్ - 84*

*27. హజరత్ అబూబర్జ అస్లమిగారి ద్వారా ఈ హదీసు తిర్మిజి షరీఫ్‌లో నమోదు చేయబడినది.*



కాని మోమిన్ (విశ్వాసి) ఈ విధంగా చెపుతాడు :

"నేను అల్లాహ్ పుస్తకాన్ని పఠించాను, దాని మీద నా విశ్వాసాన్ని వెలిబుచ్చాను."

ఖియామత్‌నాడు మైదానె హష్ర్ (విచారణ) జరుగునప్పుడు ప్రజలు ఇలా విచారించబడును : "ఏమి, మీరు ప్రవక్తల మాట విన్నారా"? ఈ విషయం ఇలా అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ప్రకటించాడు :

[28] وَيَوْمَ يُنَادِيْهِمْ فَيَقُوْلُ مَاذَآ اَجَبْتُمُ الْمُرْسَلِيْنَ

"గుర్తు తెచ్చుకోండి. ఆ రోజు దైవము ప్రజలకు ప్రశ్నించును. మీరు ప్రవక్తల మాట విని నడుచుకున్నారా? అని."

పైన తెలిపిన విషయాల ప్రకారము మానవుడు తన నడవడికను సరిదిద్దుకుని జీవితాన్ని సంస్కరించుకోవలెను. ఈ విషయాలను ఆలకించవలెను. అల్లాహుతఆలాయే విశ్వాన్ని మరియు సర్వ ప్రాణులను సృష్టించినది, సర్వలోకాలకు యజమాని (ప్రభువు) ఆయనే. ఆ మహానుభావుణ్ణి ఒక్కణ్ణే పూజించి, ఆరాధించవలెను. మరెవ్వరినైనా ఆరాధించడము గాని, ఆయన్ను ఆరాధిస్తు, ఇంకెవ్వరినైనా కలుపుకోవడముగాని ఆయనకు గిట్టని విషయం. ఆయన ఆరాధనలో ఇతరులను కలుపుకున్నదాన్ని, అతను కల్పించిన సాటి దేవుణ్ణి అల్లాహ్ అనుగ్రహించడు. ఆ మహానుభావుడు గొప్ప లక్షణాలతో కూడుకున్నవాడు, ఎలాంటి లోపము ఆయనలో లేదు. భార్యబిడ్డలు ఆయనకు లేరు, ఆయనకు, ఆయన సృష్టించినవారికి మధ్య ఎలాంటి మధ్యవర్తులు లేరు.

2. ఇస్లామ్ నిజ ధర్మము. పూర్వ మతాలన్నిటిని రద్దు చేసింది. అన్ని మతాలపై దానికే ఆధిక్యత ఉన్నది. ఇస్లాంలో వున్న ఆచారాలన్ని అల్లాహ్ దగ్గరనుంచి అవతరించినవే. ఆయన మరే మతాన్ని అంగీకరించడు.

3. ముహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చివరి ప్రవక్త. ఆయనతోనే ప్రవక్త పదవికి ముగింపు జరిగినది. ఆ మహానుభావుని తరువాత మరే ప్రవక్త లేడు. వహీ (దైవసందేశావతరణ) ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల&ం) గారి మరణముతో ముగిసిపోయింది. అల్లాహ్ దగ్గర నుంచి నాకు వహీ వస్తుందని తప్పుడు కూతలు కూసినవాడు కాఫిర్ (తిరస్కారి) అవుతాడు. ఇలాంటి వారికి లభించేదంతా షైతాన్ భ్రమలే. (వాడు ఊహాలోకంలో తేలిపోతూ ఉంటాడు).

---

*28. అల్‌ఖసస్, ఆయత్ - 65*

4. దైవగ్రంథాలలోని చివరిది ఖుర్ఆన్-యె-షరీఫ్. అల్లాహ్‌యే స్వయింగా దాని భద్రతా బాధ్యతలు వహించాడు, కాబట్టి అది చెక్కు చెదరకుండా ప్రళయ కాలంలో అల్లాహ్ ఇష్టప్రకారము దాన్ని పైకి తీసుకునే వరకు భద్రంగానే ఉండును.

ఈ విషయము ఇమామ్ దారిమి హజరత్ ఇబ్నె మన్సూర్ ద్వారా ప్రకటించిన హదీసు. ఆయన ఇలా అన్నారు :

"ఖుర్ఆన్ పైన (ప్రళయ కాలములో) ఒక రాత్రి గడుచును, అప్పుడు మనిషి గుండెలో గాని లేక దివ్య ఖుర్ఆన్ పుటలలోగాని ఒక్క ఆయత్ కూడా మిగలదు. పైకి పంపించబడును.[29]

ఖుర్ఆన్ హెచ్చుతగ్గులు (ఏ మార్పులైనను) జరిగినట్లు చెప్పిన వాడు కాఫిర్ (అవిశ్వాసి) అగును. మరియు ఇస్లాం మతానికి దూరమగును.

5. సహాబీలు (అనగా ప్రవక్త అనుచరులు) ప్రవక్తలందరి తరువాత గొప్పవారు. అల్లాహుతఆలా వారిని ఇష్టపడెను. తన మతానికి మద్దతు నిచ్చినందుకుగాను, ప్రవక్తగారి సహవాసానికిగాను వారిని ఎన్నుకొనెను.

రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సున్నతు ఏ మార్పు లేకుండా స్వచ్ఛంగా మనకు తెలిపిరి. అందులోంచి ఏ వస్తువు వారు దాచలేరు. వారే మన ప్రవక్తగారి అన్ని మాటలు, కార్యములు, లక్షణాలు మనకు తెలిపిరి. వారి తరువాత వచ్చిన వారికి (మత విషయాలన్నీ) నిజరీతిలో, స్పష్టంగా ఏ చిక్కు సమస్య ఎదురు కాకుండా తెలిపిరి. కాబట్టి వారిని వ్యతిరేకించినవాడు, వారిని అగౌరవపరచినవాడు లేక వారిని లేక వారిలో కొందరిని కాఫిర్లుగా భావించినవాడు కాఫిరుగా పరిగణించబడును.

ఈ శీర్షికలో ఇది వరకు మీరు చదివిన విషయాలు సమకూర్చి మీకందించే భాగ్యానికి నోచుకున్నాను. దీన్ని సర్వప్రపంచ ముస్లిం ప్రజలకు ప్రయోజనకరము చేయమని నిత్యం అల్లాహ్ కొరకే ఈ పని అర్పితము కావాలని అల్లాహ్‌ను వేడుకొనుచున్నాను. మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం), వారి కుటుంబ సభ్యులు, అనుచరులందరిపై అల్లాహ్ దీవెనలు, శుభములు కలగాలి అని కోరుకొనుచున్నాను.

---

29. సునన్ దారిమి 2/315 హదీస్ : 3346

# مرکز کے دیگر مطبوعات بزبان اردو وتلگو

① آبرو کی حفاظت
ترجمہ "حراسة الفضيلة" — للعلامة الدكتور بكر بن عبد الله أبوزيد رحمہ اللہ

② آپ کے بچے کا نام کیا ہوگا؟
"تسمية المولود" — للعلامة الدكتور بكر بن عبد الله أبوزيد رحمہ اللہ

③ نماز جنازہ کے مختصر احکام — د.صالح الفوزان سلمہ اللہ

④ روئے زمین پر......شرک اور اس کے اقسام
ترجمہ: الجواب الكافي" — شیخ الاسلام الامام ابن قیم رحمہ اللہ

⑤ بدعات سے گریز کیجئے۔
ترجمہ "التحذير من البدع" — الامام عبد العزیز ابن باز رحمہ اللہ

⑥ حج وعمرو زیارت: مسائل حج وعمرہ (بزبان تلگو)
للامام عبد العزیز ابن باز رحمہ اللہ

⑦ موت کے بعد کا حساب (بزبان تلگو)
"الأصول التي يسأل" — الشیخ حمود اللاحم سلمہ اللہ

⑧ برائی کی روک تھام کب اور کیسے؟!!
"درجات تغيير المنكر" — للدكتور عبد العزيز بن أحمد المسعود

⑨ علم حدیث کی اہمیت وماہئیت — ڈاکٹر محمد العمری أبو عبد اللہ

⑩ گلدستہ علوم ونصائح — ڈاکٹر محمد العمری أبو عبد اللہ

⑪ لا أحد يشبه الله (بزبان تلگو) — ڈاکٹر محمد العمری أبو عبد اللہ